నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
గురువారం
11 ఏప్రిల్
2024
పేజీలు 8
గుంటూరు
పల్నాడు



## బాబుది బోగస్ రిపోర్ట్

# జగన్‌ది ప్రోగ్రెస్ రిపోర్ట్

- జాబు కావాల 2.3లక్షల ఉద్యోగాలు ఇచ్చిన ఫ్యాన్ కావాలా
- 32వేలు ఉద్యోగాలు ఇచ్చిన తుప్పు పట్టిన సైకిల్ కావాలా?
- మన వాలంటీర్ వ్యవస్థను ప్రతిపక్షం మెచ్చుకోవటం కన్నా గొప్ప సర్టిఫికేటేం కావాలీ మీ జగన్‌కు : సీఎం జగన్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ ఎన్నికల సమరంలో దూసుకెళ్తున్నారు. 'మేమంతా సిద్ధం' పేరుతో బస్సు యాత్రను ప్రారంభించి ప్రజల్లోకి సాగుతున్నారు. సీఎం జగన్ చేపట్టిన ఈ బస్సు యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. బుధవారం 12వ రోజు పల్నాడు జిల్లాలో సీఎం జగన్ చేపట్టిన 'మేమంత సిద్ధం' బస్సు యాత్ర జననీరజనకంగా కొనసాగింది. పిడుగరాళ్లలోని అయ్యపనగర్ లో జరిగిన బహిరంగ సభలో సీఎం జగన్ ప్రసంగించారు. పలు అంశాలపై ఆయన మాట్లాడారు. తమ ప్రభుత్వ విధానాలను, చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడారు.

పట్టపగలే కనిపిస్తుంది జనసముద్రం, గత ఐదేళ్లుగా మన ప్రభుత్వాన్ని కాపాడుకునేందుకు పల్నాటి పౌరషమై జనసముద్రం కనిపిస్తుంది.. సిద్ధం, సిద్ధం అంటు మీ నినాదాలు మన జైత్ర యాత్రకు శంఖారావంలా వినిపిస్తుంది, పెత్తందారులకు మాత్రం మీ నీనాదాలు

మిగతా 2వ పేజీలో



### రెండు లక్షల మందికి ఏటుకూరు వద్ద

# సిద్ధం బస్సు యాత్ర సభ

- చరిత్ర గుర్తుంచుకునేలా మేమంతా సిద్ధం బస్సు యాత్ర
- స్వచ్ఛందంగా తరలివస్తున్న ప్రజలు
- ఏలోటు రాకుండా ఏర్పాట్లు చేయాలి
- పార్టీ నాయకులను ఆదేశించిన మంత్రి విడదల రజిని
- పార్టీ నాయకులతో మేమంతా సిద్ధం బస్సు యాత్ర సమన్వయ సమావేశం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్రకు గుంటూరులో బ్రహ్మరథం పట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. ఈ నెల 12 న గుంటూరులో బస్సు యాత్ర జరగనున్న నేపథ్యంలో ఏర్పాట్లపై వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. స్థానిక చంద్రమౌళినగర్ లోని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో బుధవారం ఈ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ జననేత జగనన్నకు నీరాజనం పలికేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. స్వచ్ఛందంగా తరలివచ్చి మద్దతు తెలుపుతున్నారని వెల్లడించారు. గత ఐదేళ్ల సంచలన పాలనే జగనన్నపై అభిమానాన్ని రెట్టింపు చేసిందని పేర్కొన్నారు. ఈ బస్సు యాత్రను దిగ్విజయం చేయాల్సిన బాధ్యత ప్రతి నాయకుడు, కార్యకర్తపై ఉందని చెప్పారు. బస్సు యాత్రలో భాగంగా ఏటుకూరు రోడ్డులో భారీ

మిగతా 2వ పేజీలో






### ఎన్నికల నియమావళిని

# పకడ్బందీగా అమలు చేయాలి

- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్
- సహకరించాలని వివిధ పార్టీ నేతలను కోరిన కలెక్టర్
- 128 మంది వాలంటీర్ల తొలగింపు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నియమావళిని పకడ్బందిగా అమలు చేయటం జరుగుతుందని, నియమావళి ఉల్లంఘనలపై ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి కోరారు. బుధవారం కలెక్టరేట్ లోని

మిగతా 2వ పేజీలో

## రెండు లక్షల మందికి ఏటుకూరు వద్ద సిద్ధం బస్సు యాత్ర సభ

(మొదటి పేజీ తరువాయి)

బహిరంగ సభ ఉంటుందని చెప్పారు. రెండు లక్షల మందికిపైగా ప్రజలు ఈ సభకు హాజరవుతారని అంచనా వేస్తున్నామన్నారు. వీరందరికీ ఎలాంటి లోటు లేకుండా పక్కాగా ఏర్పాట్లు పూర్తిచేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి జగనన్న పాలనలో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉన్నారని, అందుకే రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న బస్సు యాత్ర, బహిరంగ సభలకు ప్రజలు లక్షలాదిగా హాజరవుతున్నారని అన్నారు. తమ అభిమాన నేతను కనులారా చూసి, ఆయనతో కరచాలనం చేయడానికి ఉవ్విళ్లూరుతున్నారని తెలిపారు.

**12 మధ్యాహ్నం నుంచి గుంటూరులో**

మంత్రి విడదల రజిని మాట్లాడుతూ సీఎం జగనన్న చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర ఈ నెల 12వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకల్లా గుంటూరు నగరంలోకి ప్రవేశిస్తుందని చెప్పారు. హౌసింగ్ బోర్డు వద్దకు చేరుకున్న తర్వాత అక్కడి నుంచి ర్యాలీగా బస్సు యాత్ర చుట్టుగుంట, వీఐపీ రోడ్డుకు వస్తుందన్నారు. అక్కడి నుంచి ఏటుకూరు సభాస్థలికి యాత్ర చేరుకుంటుందని వెల్లడించారు. ఏటుకూరు సభకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. గుంటూరు నగరంలో హౌసింగ్ బోర్డు, చుట్టుగుంట పాయింట్లలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై జగనన్నకు ఘనస్వాగతం పలకాలని కోరారు. చరిత్రలో నిలిచిపోయేలా గుంటూరులో బస్సు యాత్ర కొనసాగుతుందని పేర్కొన్నారు.

**బస్సు యాత్ర విజయవంతం చేయాలి : అప్పిరెడ్డి**

సమావేశంలో శాసనమండలి విప్, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న మేమంతా సిద్ధం సభలకు ప్రజలు లక్షలాదిగా హాజరవుతున్నారని తెలిపారు. తమ అభిమాన నేతను కళ్లారా చూసేందుకు లక్షలాదిగా ప్రజలు తరలివస్తున్నారని పేర్కొన్నారు.

**జగనన్నను గెలిపించడానికి ప్రజలు సిద్ధం**

పొన్నూరు ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ గుంటూరు పార్లమెంటు అభ్యర్థి కిలారి రోశయ్య మాట్లాడుతూ జగనన్న ఈ రాష్ట్రానికి మరోసారి ముఖ్యమంత్రి కావాలని ప్రజలంతా ఎదురు చూస్తున్నారని తెలిపారు.

## ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

వీసీ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి , సంయుక్త కలెక్టర్ జి. రాజకుమారి, నగరపాలక సంస్థ కమీషనర్ కీర్తి చేకూరి , తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజాతో కలసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమ్ ఆద్మీ పార్టీ తరుపున డా. తాతా సేవా కుమార్ (రాష్ట్ర ఉపాధ్యక్షులు), బహుజన్ సమాజ్ పార్టీ తరపున చిరతనగండ్ల వాసు (గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఇన్ చార్జ్ ) , భారతీయ జనతా పార్టీ తరుపున పద్మనాభ రావు, కమ్యూనిస్ట్ పార్టీ ఇండియా (మార్సిస్ట్) వై కృష్ణకాంత్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున బిళ్ళా సునీల్ (జిల్లా ప్రధాన కార్యదర్శి, జిల్లా ఆఫీస్ ఇన్చార్జి) , తెలుగుదేశం పార్టీ తరుపున కంచర్ల శివరామయ్య (కార్యాలయ కార్యదర్శి), వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరుపున అత్తోట జోసఫ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై 128 మంది వాలంటీర్లను తొలగించామని, ఐదుగురు కాంట్రాక్ట్ ఉద్యోగులు, ఆరుగురు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, ఇద్దరు రెగ్యూలర్ ఉద్యోగులపై చర్యలు తీసుకోవటం జరిగిందన్నారు. జిల్లాలో 520 మంది వాలంటీర్లు రాజీనామ చేయటం జరిగిందన్నారు. ఎన్నికల సంఘంకు చేసిన 52 ఫిర్యాదులలో 51 పై నివేదిక అందించటం జరిగిందని, మిగిలిన ఒక పిర్యాదు విచారణ చేయటం జరుగుతుందన్నారు. సీవిజిల్ ద్వారా అందిన 168 పిర్యాదులలో 161 (94శాతం) పిర్యాదులను 100 నిమిషాల్లోపే పరిష్కరించారని, కేవలం ఏడు పిర్యాదులు 100 నిమిషాలు దాటిన తరువాత పరిష్కరించటం జరిగిందన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులలోను, ఫ్లైయింగ్ స్వాడ్ లు నిర్వహించిన తనిఖీలలో ఇప్పటి వరకు రూ.3.197 కోట్ల నగదు, మద్యం, ఇతర వస్తువులను సీజ్ చేశారన్నారు. జిల్లాలో ప్రచార అనుమతుల కోసం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 74 ధరఖాస్తులు అందించగా 55 అనుమతులు మంజూరు చేశామని, 16 రిజక్ట్ అయ్యాయని, 3 వెరిఫికేషన్లో ఉన్నాయన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి 867 దరఖాస్తులు అందించగా 608 కి అనుమతులు మంజూరు చేశామని, 159 రిజక్ట్ అయ్యాయని, 88 వెరిఫికేషన్లో ఉన్నాయని వీటికి నిర్దేశిత సమయంలో పరిష్కరించటం జరుగుతుందన్నారు. నియోజకవర్గాలకు ఈవీఎం యూనిట్ల కేటాయింపుకు ఏప్రిల్ 12, 13 తేదిలలో మొదటి విడత ర్యాండమైజేషన్ నిర్వహిస్తున్నామని, దీనిలో రాజకీయపార్టీల ప్రతినిధులు పాల్గొనాలన్నారు. ప్రచార ర్యాలీలో నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద విభిన్న ప్రతిభావంతులు, బాలింతలు, గర్భిణీ మహిళలకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేస్తున్నట్లు, పోలింగ్ బూత్ లలోకి సెల్ ఫోన్లు అనుమతించరని ఓటరు స్లిప్ పంపిణీ సమయంలో బూత్ లెవల్ అధికారులు ఓటర్లు అవగాహన కల్పించటం జరుగుతుందన్నారు. సమావేశంలో రిటర్నింగ్ అధికారులైన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఎం.గంగరాజు, నగరపాలక సంస్థ అదనపు కమిషనరు కే.రాజ్యలక్ష్మీ, ఎంసీసీ నోడల్ అధికారి వీరాచారి, ఐటీ నోడల్ అధికారి రఘు, ఏఈఆర్వోలు పాల్గొన్నారు.

# బాబుది బోగస్ రిపోర్టు.. జగన్ ది ప్రోగ్రెస్ రిపోర్ట్

(మొదటి పేజీ తరువాయి)

యుద్ధం, యుద్ధం అని ప్రతిధ్వనిస్తున్నాయి, వాళ్ల గుండెల్లో రైళ్లు పరిగెట్టిస్తున్నారు. వెలుగునుంచి చీకటికి తీసుకువెళ్లేందుకు, కుట్రలను కూటమిని, మోసాలను ఎదుర్కొనేందుకు మీరంతా సిద్ధమా! ఇంటి ఇంటి అభివృద్ధిని కొనసాగించేందుకు మీరంతా సిద్ధమా.. ఈ కేవలం ఎమ్మెల్యేలను, ఎంపీలను ఎన్నుకునే ఎన్నికలు కాదు, ఈ 58 నెలలు రైతులకు అందిన భరోసా, అక్కచెల్లెమ్మల సాధికారత, పిల్లల చదవులు ఇవన్నీ కొనసాగాలా లేక మీ ఒటుతో అంధకారంలోకి వెళ్లిపోవాల అని మన తలరాతలు నిర్ణయించుకునే ఎన్నికలు, ఈ ఎన్నికలు జగన్ కు చంద్రబాబు మధ్య జరుగుతున్నవి కాదు, ఈ ఎన్నికలు పేదలకు, మోసాలకు జరుగుతున్న ఎన్నికలు, మీ బిడ్డ జగన్ పేదల పక్షమని మరోక్కసారి చెబుతున్నాను. మన ఒటు మీద మన భవిష్యత్తు ఆధరాపడి ఉంటుంది కాబట్టి ఏ దారి ఎన్నుకోవలో మీ కుటుంబంతో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి.. జగన్ కు ఒటు వేస్తే జరుగుతున్న మంచి కొనసాగుతుంది, అదే చంద్రబాబుకు ఒటు వేస్తే పథకాలన్ని ఆగిపోతాయని చరిత్ర చెబుతున్న సత్యం.. చంద్రబాబు అంటేనే ఎన్నికలకు ముందుకు ఆయన 'గంగా' అధికారం దక్కిన తర్వాత మాత్రం 'చంద్రముఖి'

– ఈరోజు ఈ చంద్రబాబు గురించి ఇక్కడ మనందరం కలిసి ఫ్యాక్ట్ చేద్దాం..! చంద్రబాబు, పచ్చమీడియా చేస్తున్న ప్రచారం చేస్తున్న విషయాలను మీ ముందు పెట్టి నిజాలేంటో తెలుసుకుందామా! ఈ ఎల్లో మీడియా.. ఎంత ప్రమాదకారి అంటే చంద్రబాబుతో చేరి ఒక నిర్ణయానికి వచ్చి అంతా కలసి ఒక గాడిదను తీసుకువచ్చి ఆ గాడిదను గుర్రం అని చెప్పు ప్రజలకు చెబుతారు.. ఇది వీళ్లు చేసే కుట్ర రాజకీయాలు, అబద్ధపు రాజకీయలు

– ఈ ఐదేళ్లు గమనిస్తే.. పచ్చ మీడియా, చంద్రబాబు అంతా కలిసి భ్రమ కల్పిసా ఉంటారు.. జాబ్ కావాలి అంటే బాబు కావాలి అంటు ఆడ్వటైజ్మెంట్లు చేసారు.. మీ అందరి సమక్షంలో అడుగుతున్న చంద్రబాబు అధికారంలోకి వచ్చారు, 14 ఏళ్లు పరిపాలన చేసిన తర్వాత మీలో ఎవరికైన ఆయన హయంలో ప్రభుత్వ ఉద్యోగం వచ్చిందా? మీ జగన్ వచ్చిన తర్వాత ఏకంగా మీ గ్రామాల్లోని పిల్లలను తీసుకుని లక్షా 30వేల మందికి మన గ్రామాల్లోని సచివాలయాల్లో ఉద్యోగాలు ఇచ్చాం.. ఇందులో కూడా 80శాతం మంది నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనార్టీలు ఉన్నారు

– గతంలో ఏ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లినా కూడా సౌకర్యాలు లేవు, డాకర్లు లేరు, నర్సులు లేరు అనే పరిస్థితుల నుంచి 54వేల పోస్టులు ఒక వైద్య ఆరోగ్యరంగంలో నియమించాడు మీ బిడ్డ.

– ఈ 58 నెలల్లోనే ఎప్పుడు జరగనట్టుగా మరో 2,31,000 ఉద్యోగాలు భర్తీ చేస్తే చంద్రబాబు నియామం చేసింది కేవలం 32,000 ఉద్యోగాలు, ఈ రెండిటికి పోలిక ఎక్కడ ఉందో ఆలోచన చేయండి.. ఇప్పుడు జాబ్ రావాలి అంటే ఎవరు కావాలి? జాబ్ రావాలి అంటే ఫ్యాన్ రావాలా, తుప్పు పట్టిన సైకిల్ రావాలా?

– బాబు ఇస్తున్నది బోగస్ రిపోర్టు, జగన్ ఇస్తున్నది కళ్లముందే కనిసిపిస్తున్న ప్రోగ్రెస్ రిపోర్ట్, స్వయం ఉపాధిని ప్రోత్సాహిస్తు వాహన మిత్ర,నేతన్న నేస్తం జగనన్న తోడు, చేయూత, ఆసరా, సున్నా వడ్డీ, మత్స్యకార భరోసాను ఇచ్చాడు, ఈ రోజు రాష్ట్రంలో కొత్తగా 4 సీ పోర్టులు నిర్మాణాలు, 3 ఇండస్ట్రీయల్ కారిడర్ లు, 5 ఫిష్ ల్యాంగింగ్ సెంటర్లు వేగంగా నిర్మాణాలు జరగుతున్నాయి.. ఎంత వేగంగా అంటే ఇజ్ ఆఫ్ డూయింగ్ బిజినేస్ లో ఆంధ్రప్రదేశ్ వరుసగా దేశంలోనే ప్రతి సంవత్సరం నెం.1గా ఉంది.

– రైతు అంటే బాబుకు ప్రేమ అంటా.. నమ్ముతామా! గతంలో ఏమి చేయని బాబు రైతులకు ఎక్కువ మేలు చేస్తాడంటా.. 14 ఏళ్లు, 3సార్లు ముఖ్యమంత్రిగా పరిపాలన చేసిన చంద్రబాబు రైతులకు ఎం చేశావు?

– వ్యవసాయం దండగా అన్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు, రైతులకు కరెంట్ ఇస్తే ఆ తీగల పై బట్టలు ఆరేసుకోవాలని హేళన చేసింది చంద్రబాబు.. రైతులను విచారించేందురు ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేసింది బాబు..

– 2014 మేనిఫేస్టోలో రైతుల రుణాల మఫీ చేస్తానని హామీ ఇచ్చాడు.. చేశాడా? రైతులకు పగటిపూట 12 గంటల పాటు ఉచిత విద్యుత్ ఇస్తా అన్నాడు ఇచ్చాడా.? బ్యాంక్ లో బంగారం విడిపిస్తానని అన్నాడు.. విడిపించాడు. ?ఇది కాకుండా రైతులకు ఇన్ పూట్ సబ్సడీ బకాయిలే కరెంట్ బిల్లులు బకాయిలె, రైతుల కొనుగోలు చేసే విత్తనాల సైతం బకాయిలే

– మీ బిడ్డ తొలిసారి ముఖ్యమంత్రి, కేవలం 58 నెలల పాలనలో మీ బిడ్డ మంచి చేశాడు, గతంలో ఎవరు ఆలోచన చేయని విధంగా రైతులకు పెట్టుబడి సాయంగా రైతు భరోసా ఇస్తున్నది మీ బిడ్డ ప్రభుత్వం మాత్రమే, ప్రతి రైతన్నకు రూ. 67,500 ఇచ్చామని గర్వంగా చెబుతున్న

– మీ బిడ్డ మేనిఫేస్టోలో రూ. 50వేలు ఇస్తాని అన్నాడు అంతకు మించి రూ. 67వ్టేలు పెట్టుబడి సాయం చేశాడు.. రూ. 17వేల కోట్లు ఖర్చు చేస్తు పగటి పూట 9గంటల పాటు నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇచ్చింది మీ బిడ్డే.. మొట్టమొదటి సారి మన గ్రామంలో రైతు భరోసా కేంద్రాన్ని తీసుకువచ్చి దేశంలోనే రోల్ మోడల్ గా నిలిచాం

– ఉచితంగా రైతనన్నలకు పంటల భీమా అందుతుంది అంటే మీ బిడ్డ అధికారంలోకి వచ్చిన తర్వాతే.. రైతన్నలకు ఉచిత పంటల భీమా మేనిఫేస్టోలో చెప్పకపోయిన రైతుల మంచి కోసం మీ బిడ్డ చేశారు. రూ. 64వేల కోట్ల ధాన్యం ఆర్బీకేల ద్వారా చేశాం.. ఎంఎస్పీ కన్నా ఎక్కువే ఇచ్చి, అది లేని రైతులు కూడా ఆదుకున్నాం. పంట నష్టం జరిగితే సీజన్ ముగిసే లోపు పరిహారం అందిస్తున్నా.. చంద్రబాబు కట్టని బకాయిలు సైతం మనం కట్టి మళ్లీ సున్నా వడ్డిలు ఇచ్చాం.. ఏకంగా 35లక్షల భూమి శాశ్వత హక్కు కల్పించింది మీ బిడ్డ మాత్రమే.. ఇప్పుడు అడుగుతున్న రైతు కోసం ఎవరు కావాలి? రుణమాఫి అని మోసం చేసిన చంద్రబాబు కావాలా? వ్యవసాయానికి అండగా నిలబడ్డా మీ బిడ్డా కావాలా? బాబు రైతుల విషయంలో ఇచ్చింది బోగస్ రిపోర్టు, మీ బిడ్డ ఇచ్చింది ప్రోగ్రెస్ రిపోర్టు

– గ్రామంలో గ్రామ సచివాలయాలు, నాడు– నేడు స్కూల్స్, ఆసుపత్రలు, విలేజ్ క్లీనిక్స్ గ్రామీణ స్థాయిలో కనిపిస్తున్నాయి.. గతంలో లంచాలు లేకుండా వివక్ష లేకుండా పేదవాడికి మంచి చేయటం సాధ్యమేనా అని అడిగితే కష్టం అనే వారు.. కానీ మీ బిడ్డ అధికారంలో వచ్చాకా%ొా% ఇది సాధ్యమే అని చెప్పి సచివాలయాలు స్థాపించి వాలంటీర్ వ్యవస్థ తీసుకువచ్చి ఏకంగా 130 సార్లు బటన్ నోక్కి రూ. 2.70లక్ష కోట్లు నేరుగా అక్కచెల్లమ్మలకు ఈ 58 నెలల కాలంలో పంపించాడు. ఇదంతా మన కళ్ల ఎదుటే కనిపిస్తుంది

– గతంలో ఏ ప్రభుత్వమైనా ఇలాంటి పథకాలు చూశారా.. అమ్మ ఒడిని, విద్యాదీవెన, వసతి దీవెన ఇస్తు పిల్లల కోసం ఖర్చు చేస్తు వారి భవిష్యత్తు కోసం కష్టపడ్డావారిని చూశారా? పొదుపు సంఘల అక్కచెల్లెమ్మలకు ఆసరా ద్వారా, సున్నా వడ్డీ ద్వారా ఇంతగా ఆదుకున్న ప్రభుత్వం గతంలో ఎప్పుడైనా చుశారా? అక్కచెల్లమ్మలకు అండగా ఉంటు, వారి కోసం చేయుత, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం అంటు వారికి తోడుగా నిలచిన ప్రభుత్వం ఉందా

– బడి పిల్లల్ని చూడండి, క్వాలటీ చదువే వారి తలరాతలు మారుస్తుందని, వారిన గొప్ప చదవాలని మీ పిల్లల మేనమామగా పిల్లల గురించి పట్టించుకుని వారి తోడుగా ఉంటు అమ్మఒడి పథకం ఇస్తు, టెఫెల్, డిజిటల్ బోధన, ట్యాబ్ లు ఇస్తు, ఇంగ్లీష్ మీడియం, సీబీఎస్సీ, ఐబీ అందిస్తు, గోరుముద్ద, విద్యాకానుకని ఇస్తు ఒక మంచి మేనమామాగా పిల్లలకోసం పనిచేసిన వారు గతంలో ఎవరైనా ఉన్నారా? ఏ ఒక్కరు పిల్లల చదువుల కోసం అప్పులపాలు కాకూదని ఒప్పందంతో ప్రఖ్యాత యూనివర్సిటీలను మన కాలేజీలు అనుసంధానం చేశాం, ఇంటర్షిప్ ఇచ్చాం.. వారి భవిష్యత్తు బాగుండాలని ఆలోచించినవారు ఎవరైనా ఉన్నారా ఆలోచన చేయండి.

– నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనార్టీలు, పేదవర్గాలకు పారదర్శకంగా విస్తరేంచేవరకు లీడర్ అంటే ఇలా ఉండాలి అని దేశానికే చాటిచెప్పింది మీ బిడ్డ ప్రభుత్వం.. మంచి చేశాం కాబట్ట ప్రజల గుండెల్లో గుడి కట్టుకుని ప్రజల ప్రేమానురాగాలు సంపాదించా.. చంద్రబాబు పేరు చెబితే గుర్తుకు వచ్చే ఒక్క మంచి స్కీం అయినా ఉందా? ఈ పెద్ద మనిషి ప్రజలకు చేసిన మంచి లేదు.. ఎప్పుడు మోసాలు చేస్తునే ఉన్నాడు

– నిన్న చంద్రబాబు మటాలు వింటే నవ్వు వచ్చింది%ొా% మనం పెట్టిన వాలంటీర్ వ్యవస్థకు చంద్రబాబు రూ.10వేలు ఇస్తానని అన్నాడు.. ఇలాగైన జగన్ పాలన బాగుందని ఒప్పుకున్నాడు సంతోషం.. ఇదే చంద్రబాబు మొన్నటి దాకా మన వాలంటీర్ వ్యవస్థ గురించి భయంకరంగా మాట్లాడారు.. ముటాలు మోసేవారు అన్నాడు, వారు మొగవారు ఇంట్లో లేనప్పుడు తలుపు కొడతారని అన్నారు.. దత్తపుత్రుడు అయితే వాలంటీర్లు ట్రాఫికింగ్ చేస్తున్నారని, అందుకే అమ్మాయిలు మిస అయిపోతున్నారని, జగన్ కు పని చేసేవారని అన్న మీరు, నేడు వాలంటీర్లకు జీతం ఇస్తానని చెప్పంటం ఇంతకన్నా మంచి సర్టిఫికేట్ ఏం ఉంది మీ జగన్ కు.

– అయ్యా చంద్రబాబు జన్మభూమిదో, వాలంటీర్లతో టాపిక్ కాదు, ముఖ్యమంత్రిగా ఎవరు ఉన్నారనేది ముఖ్యం.. చంద్రబాబు మనస్తత్వం దోచుకోవటం, పంచుకోవటం.. అదే మీ బిడ్డ మనస్తత్వం చనిపోయిన తర్వాత ప్రజల గుండెల్లో ఉండాలనేదే ముఖ్య ఉద్దేశం.. తేడా గమనించండి.

– మొన్నటికి మొన్న చంద్రబాబు మనిషి నిమ్మగడ్డతో ఫిర్యాదు చేపించి అవ్వతాతలకు ఇంటికి పింఛన్ రాకుండా అడ్డుకున్నారు, అంతా ఎదురు తిరిగేసరికి చంద్రబాబులోని మోసం మళ్లి చంద్రముఖిలా పైకి లేచింది.. ఊసరవెల్లిని దాటిపోయాడు.. అధికారంలోకి వస్తే వాలంటీర్లకు రూ. 10వేల ఇస్తానని ప్రకటించాడు.. చంద్రబాబు మోసాలు అందరికి తెలిసినదే.. చంద్రబాబు అధికారంలోకి రాగానే వాలంటీర్లను రద్దు చేసి జన్మభూమి కమిటీలను తీసుకువస్తాడు.. వారు దోచుకునేందుకు ఈ 10వేలు అదనంగా ఇస్తావని చిన్నపిల్లడుకి కూడా తెలుసు..

– తన బ్రతుకంతా అబద్దాలే పునాదులుగా, మోసాలే అలవాటుగా, వెన్నుపోటే తన చరిత్రగా సినిమాల్లోని విలన్ ను చూస్తే చంద్రబాబుని చూసినట్లు అనిపిస్తుంది

– ఇదే చంద్రబాబు, దత్తపుత్రుడు, మోదీ కలిసి 2014లో ముఖ్యమైన హామీలు అంటు ఇంటి ఇంటికి పంపించారు. అందులో ఒకటి రైతుల రుణమాఫీ పై సంతకం చేస్తా అన్నాడు, చేశాడా? రెండవది పొదుపు సంఘాల రుణమాఫీ చేస్తామని చెప్పాడు, చేశాడా? ఆడుబిడ్డ పుట్టిన వెంటనే రూ. 25వేల బ్యాంకులో డిపాజిట్ చేస్తాని అన్నాడు, చేశాడా? నిరుద్యోగ భృతి ఇస్తానని అన్నాడు.. చేశాడా? సింగపూర్ కి మించి చేస్తా అన్నాడు.. చేశాడా?

ప్రత్యేక హొదా ఇచ్చారా? ఏ ఒక్క హామీ నేరవేర్చకపోయారు? సూపర్ సీక్స్ అంటూ మరోసారి మోసం చేసేందుకు వస్తున్నారు. కొత్తకొత్త మోసాలతో వీరి ముగ్గురు వస్తున్నారు?

– అవ్వాలకు పింఛన్ రూ. 4వేలు అంట, ఇంటికి బెంజికారు అంట, కేజీ బంగారమంటా నమ్ముతారా? ఇలాంటి అబద్ధాలనుంచి మన రాష్ట్రాని మన పేదల భవిష్యత్తును కాపాడుకునేందుకు మీరంతా సిద్ధమేనా!

# టిడిపి ప్రచార రథంపై గొడ్డళ్లతో వైసీపీ నాయకుల దాడి



పల్నాడు జిల్లా మేజర్ న్యూస్ : పల్నాడు జిల్లా ఎస్పీ వైసీపీకి అనుకూలంగా పనిచేస్తున్నారంటూ కొన్ని సంఘటనలను ఉదాహరిస్తూ ఎన్నికల కమిషనర్ కు ఫిర్యాదు చేయడంతో రాష్ట్ర ఎన్నికల కమిషన్ పల్నాడు జిల్లా ఎస్పీని మార్చి నూతన వారిని నియమించారు అయినప్పటికీ పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం టిడిపి శ్రేణులపై ప్రచార రథాలపై వైసీపీ మూకదాడులు కొనసాగుతూనే ఉన్నాయి. మంగళవారం రాత్రి రెంటచింతల మండల పరిధిలోని మంచికల్లు గ్రామంలో నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు టిడిపి ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణ దేవరాయలకు సంబంధించిన ఎన్నికల ప్రచార రథం పై వైసీపీ నాయకులు గొడ్డళ్లు పలు రకాల మారనాయుధులతో ప్రచార రథం పై సత్యనారాయణ దాడులు చేశారు ఈ దాడుల్లో ఎల్ఈడి స్క్రీన్ పూర్తిగా ధ్వంసం అయింది ప్రచార రథం పూర్తిగా ధ్వంసం అయింది. ఈ దాడుల్లో ప్రచార రథం డ్రైవర్ తో పాటు సహాయకులను తీవ్ర గాయాల పాలయ్యారు. జిల్లా ఎస్పీ మారినప్పటికీ వైసీపీ శ్రేణులు యదేచ్ఛగా టిడిపికి చెందిన ఆస్తులపై వ్యక్తులపై దాడులు కొనసాగుతుండటం పట్ల త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికలు సజావుగా జరుగుతాయా విధ్వంశాలు జరుగుతాయా అనే భయాందోళనలో నియోజకవర్గ ప్రజలు ఉన్నారు.

# ఈనెల 24 నుంచి 26 వరకు న్యాక్ పర్యటన




మంగళగిరి,మేజర్ న్యూస్: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయాన్ని ఈనెల 24, 25, 26 తేదీలలో నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ (న్యాక్) పీర్ కమిటీ పర్యటన ఖరారైంది. ఈ మేర కు న్యాక్ కార్యాలయం నుంచి వర్సిటీకి అధికారిక సమాచారం అందింది. ఈ సందర్భంగా బుధవారం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.రాజశేఖర్ అత్యున్నత సమావేశాన్ని వర్సిటీ అధికారులతో, అధ్యాపకులతో, ఉద్యోగులతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాక్ కమిటీ పర్యటనను వివరించారు. కమిటీలో వచ్చే సభ్యులు ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తారని వివరించారు. వారు సూచించిన విధంగా క్రైటేరియా ప్రకారం నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ క్రమంలో ఈ నెల 13, 14, 21 తేదీలలో ఉన్న సెలవులను పనిదినాలుగా మారుస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా విభాగాలు 2018 నుంచి 2023 వరకు ఉన్న ఐదేళ్ల కాలంలో సాధించిన ప్రగతిని సిద్ధం చేయాలన్నారు. సెమినార్లు, వర్క్ షాపులు, పీహెచ్డీలు, పుస్తకాలు ముద్రణ,పరిశోధన పత్రాలు, అవార్డులు, రివార్డులు,అకడమిక్ కరికులం, యాక్టివిటీస్, ఇన్నోవేటివ్ కార్యక్రమాలు, విద్యార్థుల ఉద్యోగ అవకాశాలు,పూర్వ విద్యార్థుల ఉన్నత స్థాయి స్థితి,కోర్సు ఫైల్,అకడమిక్ ఫైల్ వంటివి సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఏ విభాగం కూడా నిర్లక్ష్యం వహించవద్దని ప్రతి ఒక్కరూ బాధ్యతగా న్యాక్ పీర్ కమిటీ బృందానికి సహక రించాలని సూచించారు. న్యాక్ పర్యటనలో విశ్వవి ద్యాలయ వీసీ నుంచి కిందిస్థాయి ఉద్యోగి వరకు ప్రతి ఒక్కరు పూర్తి సహాయ సహకారాలు అందిం చాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. వర్సిటీలో ఉన్న మౌలిక సదుపా యాల కల్పన,ల్యాండ్ స్కేపింగ్,గ్రీనరీ,ఎప్పటి కప్పుడు ఇబ్బంది కలగకుండా చూడాలని అదేశిం చారు. వర్సిటీ డిజి లాకర్ వ్యవస్థను తీసుకువచ్చిం దని అందులో వర్సిటీలో ఉన్న ప్రతి కళాశాల విద్యార్థి ప్రత్యేక అకౌంట్ ను ఓపెన్ చేసుకోవాలని వీసీ సూచించారు. అందుకు ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ విద్యార్థులకు తోడ్పాటు అందించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన నేషనల్ అకడమిక్ డిపాజిటరీ (ఎన్ఏడి) ద్వారా అకడమిక్ బ్యాంక్ అఫ్ క్రెడిట్ (ఏ బి సి) అనే అకౌంట్ ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. దీని ద్వారా విద్యార్థుల సమాచారం అత్యంత భద్రంగా ఉం టుందని పేర్కొన్నారు. అన్ని విశ్వవిద్యాల యాలు ఈ విధానంలో అనుసరిస్తున్నా యని మన వర్సిటీ కూడా గతంలోనే ఈ విధానం తీసుకువచ్చింది అన్నారు. ప్రస్తుతం చివరి ఏడాది చదువుతున్న విద్యార్థులు అకౌంట్ ను ఓపెన్ చేసుకోవాలని సూచించారు. ఈ సమా వేశంలో రెక్టార్ ఆచార్య కె.వరప్రసాద మూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బీ.కరుణ, ప్రిన్సిపాల్స్ ఆచార్య స్వరూప రాణి,ఆచార్య గంగాధర్ రావు, ఆచార్య జాన్సన్,ఆచార్య సిద్దయ్య,ఆచార్య ప్రమీలరని, ఆచార్య శ్రీనివాసరెడ్డి,ఓ ఎస్ డి ఆచార్య సునీత,కోఆర్డినేటర్ ప్రొఫెసర్ సంధ్య కోల్, అసిస్టెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ గోపికృష్ణ, విభాగాధిపతులు, కోఆర్డినేటర్లు,అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# 2,15 వ వార్డులలో బ్రహ్మారెడ్డి సతీమణి ప్రచారం



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: మాచర్ల పట్టణంలోని 2, 15వ వార్డులలో మాచర్ల నియోజకవర్గం టిడిపి బిజెపి జనసేన ఉమ్మడి అభ్యర్థి జూలకంటి బ్రహ్మానంద రెడ్డి సతీమణి శోభారాణి బుధవారం ఇంటింటికి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వార్డులోనే ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక అమలు చేసే సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి బ్రహ్మారెడ్డి ని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, యెనుముల కేశవరెడ్డి, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ గుమ్మడి నాసరయ్య, బూత్ ఇంచార్జి బండ్ల బ్రహ్మం, బండ్ల శ్రీను, పులుసు లక్ష్మారెడ్డి, ఆవుల వేంకంటేశ్వర రెడ్డి, నర్రా గురవారెడ్డి, జనసేన పార్టీ మాచర్ల నియోజకవర్గ అధికార ప్రతినిధి నక్షత్రపు ప్రసాద్, బీజేపీ మాచర్ల టౌన్ అధ్యక్షులు ఓర్సు క్రాంతికుమార్,టీడీపీ , జనసేన, బిజెపి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తెలుగు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శిగా షేక్ నాగూర్ భాష



వినుకొండ మేజర్ న్యూస్ : వినుకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ వినుకొండ పట్టణ అధ్యక్షులు షేక్ నాగూర్ భాషా కి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రాష్ట్ర మైనారిటీ సెల్ అధ్యక్షులు దాదా గాంధీ గారు నియమించడం జరిగింది. ఈ సందర్భంగా షేక్ నాగూర్ భాషా మాట్లాడుతూ నా ఈ యొక్క పదవి రావడానికి సహకరించిన జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే కి, భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ కి, శ్రీమతి సోనియా గాంధీ కి, ఈ రాష్ట్ర రథసారథులు అలుపెరగని పోరాటం చేయుచున్న వైయస్ షర్మిలా రెడ్డి కి, కొప్పుల రాజు కి శైలజనాథ్ కి అనంతపురం డిసిసి అధ్యక్షులు ప్రతాప రెడ్డి కి, రాష్ట్ర అధ్యక్షులు దాదా గాంధీ కి, వినుకొండ నియోజకవర్గం ఇన్చార్జ్ అట్లూరి విజయ్ కుమార్ కి నా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేసు కుంటున్నాను, ఈ సందర్భంగా మైనారిటీ సోదరులకు యువతకు ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ తరఫున మీ అందరికీ సహాయ సహకారాలు అందిస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపే తానికై కృషి చేస్తానని తెలియజేస్తున్నాము.

# ఉచిత కుట్టు శిక్షణ కరపత్రిక విడుదల



మంగళగిరి,మేజర్ న్యూస్: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని కమ్యూనిటి సోషల్ రెస్పాన్సిబిలిటీ సెంటర్ ద్వారా వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రంలో నెల రోజుల ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సెంటర్ డైరెక్టర్ ఆచార్య సరస్వతి రాజు అయ్యర్ తెలిపారు. ఈ కార్యక్రమ గోడపత్రికను వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.రాజశేఖర్ బుదవారం ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా వీసి మాట్లాడుతూ అవసరమైన మహిళలందరూ ఈ ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని వారి అవసరాలతో బాటు ఆర్థికంగా కూడా స్వయంఉపాధి పొందడానికి వినియోగిం చుకోవాల న్నారు. వివరాలకు 9848286477, 9494964097 లను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వర్శిటి రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, ఓ ఎస్ డి ఆచార్య సునీత,ఐ క్యు ఏసి డైరక్టర్ అచార్య సంధ్య కోల్, ప్రోగ్రామ్ అఫీసర్ డా.ఎం.వెంకట రమణ,వై సాయిలీల పాల్గొన్నారు.

# పల్నాడు ప్రజలను ఓటు అడిగే హక్కు జగన్ రెడ్డికి లేదు



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి పల్నాడు ప్రజలను ఓటు అడిగే హక్కు లేదని మాజీ మంత్రి, సత్తెనపల్లి నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ స్పష్టం చేశారు. బుధవారం "కన్నా" క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హత్యలు, మానభంగాలు, అక్రమ మైనింగ్, ఇసుక మాఫియా, గంజాయి విక్రయాలు, దొంగ నోట్లు ముద్రణ ఇలా చెప్పుకుంటూ పోతే అనేక అక్రమాలకు పల్నాడు ప్రాంతాన్ని అడ్డగా మార్చి, ఇక్కడ ప్రజలను నానా ఇబ్బందులు గురిచేస్తున్న సీఎం జగన్మోహన్ రెడ్డికి ఓటు అడిగే హక్కు ఎక్కడ ఉందని ఆయన ప్రశ్నించారు. గోదావరి- పెన్నా నదుల అనుసంధాన్ని ఏం చేశారు...!? నీకు నీ మంత్రులకు కళ్ళు పోయాయా...? ఆరుతడి పంటలకు నిరుస్తానని చెప్పి పూర్తిగా విస్మరించి రైతులను నానా ఇబ్బందులకు గురిచేసిన నీవు... ఓట్లు అడగటానికి వచ్చావా..!? అంటూ కన్నా లక్ష్మీనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో నేను మంత్రిగా ఉన్నప్పుడు వరికపుడిశాలకు నిధులు మంజూరు చేయించి, శంకుస్థాపన చేయడం జరిగిందని, అదే స్థానంలో మరల శంకుస్థాపన చేసి రూపాయి విదల్చకుండా గొప్పలు చెప్పుకునే నీకు ... ఈ ఎన్నికల్లో ఓటమి తప్పని ఆయన హెచ్చరించారు. ప్రశాంతంగా ఉండే పల్నాడు ప్రాంతాన్ని మాఫియాలకు అడ్డాగా మార్చి... నేడు ఓట్లు అడిగేందుకు నీకు సిగ్గుందా జగన్..!! అని ఆయన ప్రశ్నించారు. ప్రధాని మోడీ ఇస్తున్న స్కీములు, పథకాలకు మీ పేర్లు పెట్టుకుని రూపాయి ఇవ్వకుండా సోకు చేసుకున్నారని విమర్శించారు. నీవు, నీ ముఠా రాష్ట్ర సంపాదన కొల్లగొట్టి... నేడు ప్రజల ముందుకు రావడానికి ఎలా మనసు ఒప్పిందని ఆయన ప్రశ్నించారు. నువ్వు పెట్టిన స్కీములు కంటే 2014- 19 లో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేపట్టి నిర్వహించిన పథకాలే మేలన్నారు. మే 13వ తేదీన జరుగునున్న ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడం ఖాయమని, తాము ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు, బీసీ డిక్లరేషన్ ను తప్పక అమలు చేయడం జరుగుతుందని కన్నా లక్ష్మీనారాయణ స్పష్టం చేశారు. అంతేకాకుండా వృద్ధులకు 4000 రూపాయలు వికలాంగులకు 6000 రూపాయలు పించను ఇవ్వటం జరుగుతుందని కన్నా చెప్పారు. మీ బాబాయిని... నువ్వు చంపించి... నీ పేపర్లో... నారా సుర రక్ష చరిత్రని రాయించుకున్నావు... ఇప్పటికైనా ప్రజలకు నిజం చెప్పి ఓటు అడగాలని జగన్ రెడ్డికి కన్నా లక్ష్మీనారాయణ హితవు పలికారు. ఈ సమావేశంలో టిడిపి, బిజెపి, జనసేన నాయకులు ఎల్లినేడి రామస్వామి, ఆతుకూరి నాగేశ్వరరావు, పూజల చిన్న వెంకట కోటయ్య, జానీ ఖాజావలి, కట్టా శివ శంకర్ రావు, తవిటి భవన్నారాయణ, సిరిగిరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నడిగడ్డ నుండి వైసిపి లో చేరిక



వినుకొండ మేజర్ న్యూస్: నియోజకవర్గంలోని రూరల్ మండలం నడిగడ్డ పంచాయతీ పరిధిలోని బ్రహ్మయ్యపాకాల గ్రామం నుంచి చదవాడ పెద్ద శ్రీను (తాగూర్) వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ లోకి చేరగా, వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ పార్టీ చేరిన ప్రతి ఒక్కరూ వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కుటుంబ సభ్యులని, వీరికి పార్టీ లో తగిన గుర్తింపు గౌరవం ఉంటుందని తెలిపారు.

## ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు



గుంటూరు, మేజర్ న్యూస్ : పరమ పవిత్రమైన రంజాన్ పండుగ సందర్భంగా ప్రభుత్వ విప్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి యావత్ ముస్లిం సమాజానికి శుభాకాంక్షలు (ఈద్ ముబారక్) తెలిపారు. సామరస్యానికి, సహృద్భావానికి, సర్వమానవ సమానత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక రంజాన్ పండుగ అని ఆయన వ్యాఖ్యానించారు. నియమ నిష్టలతో కఠిన ఉపవాస వ్రతం ఆచరించే పుణ్య మాసానికి రంజాన్ ఒక ముగింపు వేడుకనీ... ఐకమత్యంతో మెలగడం, క్రమశిక్షణ కలిగి ఉండడం, పేదలకు దానధర్మాలు చేయడం వంటి సద్గుణాలే ఈ పండుగ మానవాళికి ఇచ్చే గొప్ప సందేశమని లేళ్ళ అప్పిరెడ్డి ప్రకటించారు.

## పక్కాగా ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టాలి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఈవీఎంల మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలు పాటిస్తూ పకడ్బందీ ప్రణాళిక ప్రకారం సక్రమంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని ఎస్.ఆర్. శంకరన్ హాలులో జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి ఈవీఎంల మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియపై అసెంబ్లీ నియోజకవర్గాల ఏఆర్వోల బృందాలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలకు జిల్లాలోని నియోజకవర్గాలకు ఈవీఎం యూనిట్లు బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వీవీప్యాట్లను మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ ద్వారా కేటాయించటం జరుగుతుందన్నారు. ఈవీ ఎంల మొదటి ర్యాండమైజేషన్ ఏప్రిల్ 12,13 తేదీలలో రాజకీయపార్టీల ప్రతినిధుల సమక్షంలో కట్టుదిట్టమైన భద్రతతో రెవెన్యూ కళ్యాణ మండపంలో నిర్వహించటం జరుగుతుందన్నారు. జిల్లాకు కేటాయించిన ఈవీఎం యూనిట్లను గతంలోనే బెల్ ఇంజనీర్లు రాజకీయపార్టీల ప్రతినిధుల సమక్షంలో ఫస్ట్ లెవల్ చెకింగ్ చేయటం జరిగిందన్నారు. ఎన్నికల సంఘం వెబ్ సైట్ ద్వారా ర్యాండమైజేషన్ ద్వారా నియోజకవర్గాలకు కేటాయించిన బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వీవీప్యాట్లను జాగ్రత్తగా సరిచూసుకొని ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పూర్తి భద్రత మధ్య డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలోని స్ట్రాంగ్ రూంలకు తరలించాలన్నారు. ర్యాండమైజేషన్ విధులలో అధికారులు, ఉద్యోగులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు, సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజ, ఈవీఎంల నోడల్ అధికారులు హౌసింగ్ పీడీ వేణుగోపాల్, ఐటీ నోడల్ అధికారి రఘు, ర్యాండమైజేషన్ విధులు కేటాయించిన ఏఆర్వోలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రజల పాలిట హింసరాజులా మారిన సీఎం జగన్ రెడ్డి: జీవీ ఆంజనేయులు



వినుకొండ మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ప్రజల పాలిట హింసరాజులా మారారని తీవ్రస్థాయిలో చురకలు వేశారు తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు, వినుకొండ కూటమి అభ్యర్థి జీవీ ఆంజనేయులు. తన ఎన్నికల ప్రచారంలో ప్రజాసౌకర్యాలు, ప్రజారవాణను విచ్చలవిడిగా వాడుకుంటున్న జగన్‌రెడ్డి దెబ్బకు ప్రజలు పడుతున్న ముప్పుతిప్పలే అందుకు ఉదాహరణ అన్నారు జీవీ. జగన్ మేమంతా సిద్ధం సభలకు ఆర్టీసీ బస్సులు మొత్తాన్ని తరలిస్తూ ఉండడంతో పల్నాడు జిల్లా వ్యాప్తంగా బస్టాండుల్లో ప్రయాణీకులు పడిగాపులు కాస్తు మండువేసవిలో అవస్థలు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, వృద్ధులు, వికలాంగులు అందరూ బస్సుల్లేక ప్రయాణాలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దీనికి ఎవరు సమాధానం చెబుతారని నిలదీశారు. వినుకొండ మండలం తిమ్మాయపాలెంలో జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి తెలుగుదేశం సూపర్ సిక్స్ పథకాలను వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానికులను ఉద్దేశించి ప్రసంగించిన జీవీ ముఖ్యమంత్రి జగన్ తీరుపై నిప్పులు చెరిగారు. ఇప్పటికే ప్రజల సొమ్ముతో అడ్డంగా పార్టీ ప్రచారం చేసుకుంటున్నది చాలక ఇప్పుడు ప్రజారవాణ బస్సుల్ని కూడా తన సభల కోసం మళ్లించడం దారుణం అని మండిపడ్డారు. ఇదే సమయంలో వినుకొండ ఎమ్మెల్యేగా తానేం చేశానో, గడిచిన అయిదేళ్లలో బొల్లా బ్రహ్మనాయుడు ఏం చేశాడో, ఎవరు ఎన్ని నిధులు తెచ్చారో ఎప్పుడైనా చర్చకు సిద్ధమన్నారు జీవీ. తెలుగుదేశం హయాంలో గ్రామ గ్రామానికి సిమెంట్ రహదారులు వేయిం చామని, ఎమ్మెల్యే బొల్లా ఐదేళ్లలో రూ.300 కోట్ల నిధులు తీసుకొస్తే తాను రూ.2600 కోట్ల నిధులు తీసుకొచ్చానని తెలిపారు. అనంతరం మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు మంచి అభ్యర్థులు, అభివృద్ధి కోసం పరితపించే జీవీ ఆంజనేయులును, లావు శ్రీకృష్ణదేవరాయలును ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పనిచేసే వ్యక్తులను గెలిపిస్తేనే మన ప్రాంతం బాగుపడుతుందని సూచించారు. 20 ఏళ్లకుపైగా శివశక్తి ఫౌండేషన్ ద్వారా జీవీ కుటుంబం ఎన్నో సేవా కార్యక్రమాలు అందిస్తుందని, పల్నాడు ప్రాంత అభివృద్ధికి లావు శ్రీకృష్ణదేవరాయలు అహర్నిశలు పాటుపడుతున్నారని.. వరికపూడిశెల ప్రాజెక్టుకు అనుమతులు, వినుకొండలో రైల్వే అండర్‌పాస్, లింగ్‌రోడ్డు ఇలా చెప్పుకుంటూ పోతే అనేక అభివృద్ధి కార్యక్రమాలను చిత్తశుద్ధితో చేశారని కొనియాడారు. బూతుల ఎమ్మెల్యే ఇప్పటికే మాజీ అయ్యారని.. పూర్తిస్థాయిలో మాజీగానే ఉంచాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. తాగునీటి పథకం కోసం ఆంజనేయులు రూ.159 కోట్లు తీసుకొస్తే ఇంతవరకూ పూర్తి చేయలేదని మండిపడ్డారు. తన హయాంలో రెండు మంచినీటి పథకాలు తీసుకొచ్చి పూర్తిచేస్తే ఇప్పుడు ఆమాత్రమేనా నీళ్లు వస్తున్నాయని అన్నారు. ఎమ్మెల్యే బొల్లా ఊరూరా తిరిగి వినుకొండ ఘాట్‌రోడ్ తాను నిర్మించానని చెప్పుకుంటున్నారని.. వాస్తవంగా ఆయన చేసింది ఏమీ లేదని, ఆంజనేయులు రూ.లక్ష ఇస్తే తాను రూ.50 వేల చందాలు ఇచ్చామని, ప్రజలంతా రూ.70 లక్షల చందాలు వేసుకొని తారురోడ్డు వేస్తే తను వేయించినట్లు బొల్లా చెప్పుకోవడం సిగ్గుచేటని దుయ్యబట్టారు. ఆ రామలింగేశ్వరస్వామే బొల్లాకి తగిన రీతిలో బుద్ధి చెబుతారని అన్నారు. నర్సారెడ్డి అనే వ్యక్తి కూడా బొల్లా పుణ్యమా అని చనిపోయారని, ఆయన ఆస్తిని కూడా బొల్లా కబ్జా చేశారని ఆరోపించారు. ఆ భూములను కబ్జా చేసిన తర్వాతే బొల్లాకి కొండపైన గుడి గుర్తుకు వచ్చిందని ఎద్దేవా చేశారు. ఘాట్‌రోడ్ నిర్మాణానికి ఆంజనేయులు రూ.7 కోట్లు తీసుకొస్తే బొల్లానే బిల్లు చేసుకున్నారని విమర్శించారు. కార్యక్రమంలో జనసేన నాయకుడు నిశ్శంకర శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు. తిమ్మాయపాలెం తెలుగుదేశంలో చేరిన 10 కుటుంబాలు ప్రచార కార్యక్రమంలోనే వినుకొండ మండలం తిమ్మాయపాలెం ఎస్సీ కాలనీకి చెందిన 10 వైసీపీ కుటుంబాలు తెలుగుదేశంలో చేరాయి. జీవీ ఆంజనేయులు సమక్షంలో వారంతా తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు. కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. తెలుగుదేశంలో చేరిన వారిలో గోవింద్, కోకిల రామాంజి, ధారా లింగారావు, మలతోటి సురేష్, పిడతల విజయరాజు, రాంబాబు, గుర్రాలు చినపుల్లయ్య, నాగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

# చత్రియ నాయక్ ను పరామర్శించిన టిడిపి నాయకులు



మాచర్ల, మేజర్ న్యూస్: మాచర్ల మండలం అచ్చమ్మ కుంట గ్రామానికి చెందిన బాణావత్ చత్రియ నాయక్ ను టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎం. ధారునాయక్ టిడిపి నాయకులతో కలిసి మాచర్ల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించారు. ఈ సందర్భంగా ధారా నాయక్ మీడియాతో మాట్లాడుతూ 09 తారీఖు రాత్రి 10 గంటలకు మరుసటి రోజు జరిగే సిద్ధం సభకు రావాలని వైసిపి నాయకులు చత్రియ నాయక్ ఇంటి మీద కొచ్చి గొడవపడ్డారని, దానితో చత్రియ నాయక్ నేను రాలేను మీరు ఏం చేశారని రావాలి అని ప్రశ్నించగా, మమ్మల్ని ప్రశ్నిస్తావా అంటూ అచ్చమ్మ కుంట గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ రామవత్ సర్పన్ నాయక్, వాలంటీర్ రమేష్ నాయక్, నరేష్ నాయక్ ఎద్దుల బండి నాటు కర్ర తీసుకొని చత్రియా నాయక్ తల పగలగొట్టడం జరిగిందని ధారునాయక్ తెలిపారు. అధికార పార్టీ దుర్మార్గాలు ప్రజలు చూస్తూనే ఉన్నారని, ఇలాంటి పనులకు ఎమ్మెల్యే సహకారంతోనే జరుగుతున్నాయని ఆరోపించారు. గత ఐదు రోజుల క్రితం స్థానిక ఎమ్మెల్యే అచ్చమ్మ కుంట గ్రామానికి వచ్చి గ్రామంలో ఉన్నటువంటి వైసీపీ నాయకులను రెచ్చగొట్టారని, ఇలా రెచ్చగొట్టి జరగబోయే ఎన్ని కలకు గొడవ చేసి ప్రశాంత వాతా వరణం లేకుండా అరాచకాలతో ఎన్నికలు నిర్వహించా లని చూస్తున్నా రన్నారు. వీటిని ఎలక్షన్ కమిషన్ దృష్టికి తీసుకెళ్తామని వారిపై పోలీ సులు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో మాచర్ల మండలం టిడిపి అధ్యక్షులు నేరేటి వీరస్వామి యాదవ్, గుండాల శ్రీను, పసుపులేటి బ్రహ్మానా యుడు, బాలు నాయక్, రామ్ సింగ్ నాయక్, శ్రీను నాయక్, దేవులా నాయక్, శంకర్ నాయక్ చిన్న నాయక్ జనసేన నాయకులు గుండెబోయిన సాంబశివ రావు, తదితరులు ఉన్నారు.

# కనిపించిన నెలవంక...ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ 9ిి30కు ప్రారంభం హాజి షేక్ షఫీ



రెంటచింతల మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన రెంటచింతల లో రంజాన్ మాసంలో పవిత్ర ఉపవాస దీక్షలు ముగిశాయి. నెలవంక దర్శనంతో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. నెల రోజులపాటు కఠిన ఉపవాసాన్ని ఆచరించిన ముస్లిం సోదరులంతా పవిత్ర రంజాన్‌ను జరుపుకునేందుకు సిద్ధమయ్యారు. కులమతాలకు అతీతంగా నిరుపేదలు కడుపునిండా తినేలా చూడాలనే రంజాన్ స్ఫూర్తిని చాటుతున్నారు. నిరుపేదల జీవితాల్లో వెలుగులు చూడాలన్నదే పవిత్ర రంజాన్ అందించే సందేశం. అందుకే అంతరాలు తెలియని ఆకలిదప్పుల విలువ తెలుసుకునేందుకు, ప్రపంచానికి చాటి చెప్పేందుకు ముస్లిం సోదరులు 30 రోజులు కఠిన ఉపవాస దీక్షలను ఆచరిస్తారు. అలా 30రోజులు కఠిన ఉపవాసం ఆచరించిన ముస్లిం సోదరులు నెలవంక దర్శనంతో పవిత్ర రంజాన్ పండుగను నేడు జరుపుకుంటారు. రెంటచింతల లో పండుగ నమాజ్(ప్రార్థన)ఉ 9:30 కు మొదలవుతుందని మండల ఇమామ్ ల సంఘం అధ్యక్షుడు హాజీ షేక్ తండా షఫీ తెలిపారు.

# వైసీపీకి ఓటు.. రాష్ట్ర భవిష్యత్తుకు చేటు: జీవీ,లావులు



వినుకొండ మేజర్ న్యూస్ : వచ్చే ఎన్నికల్లో ప్రజలు వైకాపాకు ఓటేస్తే రాష్ట్రం, పిల్లల భవిష్యత్తును నాశనం చేసినట్లేనని పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు పేర్కొన్నారు. రాష్ట్రంలో మళ్లీ అభివృద్ధి పట్టాలెక్కాలన్నా, గ్రామాలు తిరిగి కోలుకోవాలన్న చంద్రబాబే సరైన వ్యక్తని, ఆయన ముఖ్యమంత్రైతేనే తమ సమస్యలకు పరిష్కారమని ప్రజలంతా స్పష్టతతో ఉన్నారన్నారు. రానున్న ఎన్నికల్లో అభివృద్ధి నినాదమే తెలుగుదేశం పార్టీని అఖండ మెజార్టీలతో గెలుపు తీరాలకు చేర్చబోతోందన్నారు జీవీ, లావు. కొన్నిరోజులుగా కొనసాగుతున్న వలసల పరంపరంలో భాగంగా బుధవారం కూడా వినుకొండ నియోజకవర్గంలో వైకాపా నుంచి తెలుగుదేశం పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి. వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీకి వీడ్కోలు పలికి తెలుగుదేశంలో చేరుతున్నారు. ఐదేళ్ల అరాచక పాలనకు అంతమొందించడమే లక్ష్యంగా కూటమి అభ్యర్థులు ఆంజనేయులు, లావు శ్రీకృష్ణదేవరాయలుకు మద్దతు ప్రకటిస్తున్నారు. తాజాగా బొల్లాపల్లి, శావల్యాపురం, నూజండ్ల మండలాల నుంచి పెద్దఎత్తున చేరికలు జరిగాయి. బొల్లాపల్లి మండలం మేళ్లవాగు నుంచి 30 కుటుంబాలు, రేమిడిచర్ల నుంచి 20 కుటుంబాలు, హనుమాపురం నుంచి 10 కుటుంబాలు, జయంతి రామాపురం నుంచి మాజీ సర్పంచ్ సహా 10 కుటుంబాలు, నూజండ్ల మండలం పమిడిపాడు నుంచి 10 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశంలో చేరాయి. బుధవారం నూజండ్ల మండలంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో వారందరికీ కండువాలు కప్పి జీవీ ఆంజనేయులు, లావు శ్రీకృష్ణదేవరాయలు, మక్కెన, జంగా కృష్ణమూర్తి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ పార్టీలోకి ఎవరు వచ్చినా చేర్చుకుని పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అయిదేళ్లుగా రాష్ట్రంలో కొనసాగుతున్న దుర్మార్గ పాలనను అంతం చేయాలంటే కులమతాలకు అతీతంగా ఎవరి పాత్ర వారు పోషించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బొల్లాపల్లి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మరణించినా సజీవం సేవా కార్యక్రమాలతోనే అది సాధ్యం

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : మన అయినవాళ్ళు మరణించినా.. వారి పేరిట మనం చేసే సేవా కార్యక్రమాల రూపంలో వారెప్పటికీ జీవించే ఉంటారని ప్రభుత్వ విప్, వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి వ్యాఖ్యానించారు. ఆస్తులు అంతస్తుల విషయంలో పేదవాడే అయినప్పటికీ.. ఆపన్నులను ఆదరించి అక్కున చేర్చుకోవడంలో.. సామాజిక స్పృహలో.. ఎంతో సంపన్నుడైన పాటిబండ్ల కిరణ్(ఆలా) తన మాతృమూర్తి పేరిట అటువంటి మహత్తరమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం గొప్ప విషయమని ప్రత్యేకంగా అభినందించారు. అతను చేపట్టే ప్రతి మంచి పనిలో తాను అండగా నిలుస్తానని తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపించిన నాటి నుంచి నిస్వార్థంగా పార్టీ జెండా భుజాన పెట్టుకుని మోస్తున్న పాటిబండ్ల కిరణ్ (ఆలా) తన మాతృమూర్తి పేరిట ఏర్పాటు చేసిన కృపా సేవా ఫౌండేషన్‌ను ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. భారత్‌పేట మదర్ థెరిస్సా బవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా పలువురికి ఫౌండేషన్ తరుపున సాయం




అందజేశారు. ఈ సందర్భంగా లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, సొంత లాభం కొంత మానుకుని పొరుగువారి అభ్యున్నతికి పాటుపడే వారే తన దృష్టిలో మానవత్వం గల మంచి మనుషులని స్పష్టం చేశారు. అందుకే తానెప్పుడూ ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని అందరికీ చెబుతుంటానని ఆయన తెలిపారు. మానవత్వం పరిమళించే అలాంటి మంచి మనుషులు నేటి సమాజానికి ఎంతైనా అవసర మని.. అలాంటి వారిని సాదరంగా స్వాగతించేం దుకు, అభినందించేందుకు, తానెప్పుడూ సిద్ధంగా ఉంటానని.. ఆయన ప్రకటించారు. పాటిబండ్ల కిరణ్ (ఆలా), అతని స్నేహితులు కలిసి సంయు క్తంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని లేళ్ళ అప్పిరెడ్డి పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, స్థానిక కార్పొరేటర్ బోడపాటి ఉషా కిషోర్, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ అధ్యక్షుడు మందపాటి శేషగిరిరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బత్తుల దేవానంద్, గీతామందిరం ఛైర్మన్ వెలుగూరి రత్నప్రసాద్, ఆలా సాంబ శివరావు, తుమ్మేటి శ్రీను, నూనె ఉమామహేశ్వరరెడ్డి, ఓర్సు శ్రీనివాస్ రావు, బైరెడ్డి రవీంద్రారెడ్డి, జిల్లా ఐటి వింగ్ అధ్యక్షుడు మాదాసు కిరణ్, వెళాంగిణినగర్ బాబు, మాదాసు భాగ్యారావు, దుర్గ, రెడ్డి కోటేశ్వరరావు, రాజేష్, కాటూరి విజయ్, గాడిదపాటి అశోక్, అంకాల రాజు, గమిడి గోపి, జంగం దాసు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి విడుదల రజనీకి ఘన సన్మానం



గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు పశ్చిమ నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఉగాది వేడుకలు. ఘనంగా జరిగాయి. మొట్ట మొదటి తెలుగువారి సంవత్స రాది ఉగాది పండుగ, పర్వదినాన పురస్కరించుకొని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గం వైకాపా అభ్యర్థి, విడుదల రజిని ని శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి విడుదల రజిని కి శాలువా బొకే, మామిడిపండు తో ఘనంగా సన్మానించారు. గుంటూరు జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు సింగునరసింహారావు, మామిడి కిషోర్, కందుకూ రి లక్ష్మీనారాయణ, నిమ్మగడ్డ వెంకటేశ్వ రరావు, రామకృష్ణ . తదితరులు ఈ కార్యక్ర మంలో పాల్గొన్నారు.

## సాహితీ రంగంలో కవి ప్రజ్ఞచారి సేవలు మరువలేనివి



తెనాలి,మేజర్ న్యూస్: సాహితీ రంగంలో నియోజకవర్గానికి నూతక్కి పూర్ణప్రజ్ఞచారి ఎంతో పేరు ప్రఖ్యాతలు తీసుకువస్తున్నారని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు. రూరల్ మండలం కొలకలూరు గ్రామానికి చెందిన కవి పూర్ణప్రజ్ఞాచారి జన్మదినం సందర్భంగా బుధవారం ఎమ్మెల్యే శివకుమార్ శాలువాతో సత్కరించి కేక్ కట్ చేయించారు.అనంతరం పట్టణంలోని జై భీమ్ ఫెడరేషన్ కార్యాలయంలో కటేవరపు దేవనంద్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శివకుమార్ మాట్లాడుతూ తండ్రి అబ్రహాం అక్షర వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని దళిత స్థితిగతులపై అధ్యయనం చేసి ఎన్నో రచనలు,కావ్యాలకు శ్రీకారం చూట్టారన్నారు.కటేవరపు దేవనంద్ మాట్లాడుతూ సాహితీ రంగంలో తెనాలి పేరును రాష్ట్ర,జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువస్తున్నారని తెలిపారు.అదేవిధంగా మధురకవి నూతక్కి అబ్రహాం విగ్రహాన్ని తెనాలి బండ్ పై ఏర్పాటు చేసేవిధంగా ప్రభుత్వం, ఎమ్మెల్యే శివకుమార్ చొరవ చూపాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిషప్ కత్తెర సుధీర్,కొలకలూరు గ్రామ వైసీపీ అధ్యక్షులు ప్రసాదం సురేష్,వైసీపీ నాయకులు కొమ్ము రాయల్ బిక్షాల్,నూతక్కి ఆచారి,నుతక్కి స్వరాజ్ పాల్గొన్నారు.

# బ్లేడుతో భార్య గొంతు కోసిన భర్త

పెదకాకాని మేజర్ న్యూస్: మండల కేంద్రమైన పెదకాకానిలోని వెంగళరావు నగర్ లో నివాసముంటున్న సయ్యద్ సామిర్ సయ్యద్ ఫాతిమా తస్లీమా లు భార్యాభర్తలు గతంలో ఇరువురికి మనస్పర్థలు రావడంతో గతంలో పెద్దకాకాని పోలీస్ స్టేషన్లో 498 కేసు నమోదయి ఉన్నది అనంతరం భార్యాభర్తలు రాజీ పడ్డారు మంగళవారం తిరిగి భార్యాభర్తల నడుమ గొడవ మొదలవడంతో భర్త సామీర్ అందుబాటులో ఉన్న బ్లేడ్ తీసుకొని భార్య గొంతు పై కోశాడు అసలే మాకు తీవ్ర రక్తస్రావం అవడంతో బంధువులు చుట్టుపక్కల వారు ఆమెని ఆస్పత్రికి తరలించారు భర్త సామీర్ ను పోలీసులు అదుపులోకి తీసుకొని కే సు నమోదు చేసి తర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# టిడిపిని వీడి వైసిపిలో చేరిక



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: మాచర్ల పట్టణంలోని 25వ వార్డుకు చెందిన 10 కుటుంబాల వారు టిడిపి పార్టీనీ వీడి బుధవారం వైసీపీలోకి చేరారు. ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అభివృద్ధి మండలి ఛైర్మన్, పల్నాడు జిల్లా వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పట్టణంలోని పార్టీ కార్యాలయంలో వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమం జరిగిందని, సంక్షేమ పాలనతో మరోసారి జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర యువజన కార్యదర్శి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ బోయ రఘురామిరెడ్డి, పార్టీ నాయకులు సాయి తదితరులు ఉన్నారు.

# ఊడిజర్ల వైసీపీ పార్టీ నుంచి 25 కుటుంబాలు తెలుగుదేశంలో చేరిక



ఈపూరు మేజర్ న్యూస్: అయిదేళ్ల అరాచక పాలనతో ప్రజలు విసికిపోయారు కాబట్టే ముఖ్యమంత్రి జగన్ వినుకొండ రోడ్‌షో అట్టర్‌ఫ్లాప్ అయిందని తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులుఏద్దేవా చేశారు. అయిదేళ్లు ముఖ్యమంత్రిగా చేసి,లక్షల కోట్ల సంక్షేమం చేశామని చెప్పుకునే అబద్ధాల ముఖ్యమంత్రి జగన్ కి, అబద్దాల ఎమ్మెల్యే బొల్లాకి వినుకొండ ప్రజలు సరైన రీతిలో గుణపాఠం చెప్పారని జీవి అన్నారు.మంగళవారం ఈపూరు మండలం ఊడిజర్ల తండా,ఊడిజర్ల ఎస్సీ కాలనీకి చెందిన వైసీపీ నాయకులు,కార్యకర్తలు 25 కుటుంబాలు పార్టీని వీడి తెలుగుదేశంపార్టీలో చేరారు.వారు జీవీ ఆంజనేయులు సమక్షంలో తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నాయి. వారందరికీ వినుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం కండువాలు కప్పి పార్టీలోకి జీవీ ఆహ్వానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ చివరకు ఈ ప్రాంతానికి దాహార్తి తీర్చే వాటర్‌గ్రిడ్ ప్రాజెక్టును కూడా పూర్తి చేయకుండా జగన్ ఏ మొహం పెట్టుకుని వినుకొండకు వచ్చారో అర్థం కాలేదన్నారు. ప్రజల తిరస్కారం గమనించే ముఖ్యమంత్రి జగన్ రోడ్‌షోలో కనీసం మాట్లాడకుండా మౌనంగా వెళ్లిపోయారన్నారు. అసలు మొత్తం పల్నాడు జిల్లాకు గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో ఒక్కటంటే ఒక్కటైనా నెరవేర్చని ముఖ్యమంత్రి జగన్,ఎమ్మెల్యే బొల్లాకు అసలు ఇక్కడి ప్రజల్ని ఓటడిగే అర్హత ఎక్కడుందని ప్రశ్నించారు.వాళ్లిద్దరు చేసిన మోసాలకు ప్రజలకి సమాధానం చెప్పుకోలేకే వైకాపాలోని వారంతా తెలుగుదేశంలో చేరుతున్నారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు నిశ్సంకర శ్రీనివాసరావు,జిల్లాఅధికార ప్రతినిధిరాపర్ల జగ్గారావు,గోపు వీరాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని గెలిపించండి: సీఎం జగన్ మోహన్ రెడ్డి




మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: మాచర్ల నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్న ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని గెలిపించాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాచర్ల నియోజకవర్గ ప్రజలను కోరారు. బుధవారం పిడుగురాళ్లలో మేమంతా సిద్ధం సభ జరిగింది. ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు పిన్నెల్లి వెంకటరామిరెడ్డిల ఆధ్వర్యంలో మాచర్ల నియోజకవర్గం నుంచి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు సిద్ధం సభకు భారీగా తరలి వెళ్లారు. మాచర్ల నియోజకవర్గం ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ సౌమ్యుడు మంచివాడు మాచర్ల నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తున్న తనకు అత్యంత ఆప్తుడైన ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని మరోమారు గెలిపించాలని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నియోజకవర్గ ప్రజలను కోరారు.

## విధి నిర్వహణయే ఘనతకు మార్గం



మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ : విధి నిర్వహణయే ఘనత కు మార్గమని మంగళగిరి తాడేపల్లి నగర పాలక సంస్థ కమిషనర్ నిర్మల్ కుమార్ అన్నారు. 2023 - 24 ఆర్థిక సంవత్సరంలో మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి ఇంటి పన్ను/ఖాళీ స్థలం పన్ను వసూళ్లలో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను అభినందించి రెవిన్యూ ఆఫీసర్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ లకు, పంచాయతి సెక్రటరీ లకు, సచివాలయ సిబ్బంది కి కమిషనర్ వి.నిర్మల్ కుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అంద జేయడం జరిగినది. అనంతరం ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎటువంటి అలసత్వం లేకుండా ప్రతి ఒక్కరూ తమ తమ ఉద్యోగ ధర్మాన్ని సక్రమంగా నిర్వర్తించాలని తెలిపారు. అదేవిధంగా ప్రస్తుతం 2024-2025 ఏడాదికి ముందస్తు పన్ను చెల్లింపు ఫై 5% రాయితీ తో ఇంటి పన్ను వసూళ్లు సక్రమంగా చెల్లించు విధంగా ప్రజలను ప్రభావితం చేసి నగరపాలక సంస్థ పరిధిలో ఉన్నటువంటి బకాయలు పూర్తి చేయు విధంగా చూడవలెనని ఆయన కోరారు. అదేవిధంగా ప్రతి వార్డులలో శానిటేషన్ సెక్రటరీలు పర్యటించి తమ పరిధిలో పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోని ప్రజలలో అవగాహన తీసుకురావాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో నగరపాలక సంస్థ సిబ్బంది, పంచాయతి సెక్రటరీ లు, సచివాలయ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు పెమ్మసాని రంజాన్ శుభాకాంక్షలు

గుంటూరు, మేజర్ న్యూస్ : రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని గుంటూరు జిల్లా ముస్లిం సోదరులకు గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ బుధవారం రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. నెలరోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు నిర్వహించిన ముస్లిం సోదరులంతా కలిసి ఆనందంగా వేడుకలు జరుపుకోవాలని కోరారు. ఆదాయంలో కొంత భాగం పేదలకు ఇవ్వాలన్న ప్రవక్త ఆదేశాలు మానవాళికి మార్గదర్శకాలు అని చెప్పారు.

# రూ.5లక్షల కోట్ల సంక్షేమం అందజేశాం



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా ఈ రాష్ట్ర ప్రజలకు ఏకంగా రూ.5లక్షల కోట్ల సంక్షేమాన్ని అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిదేనని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. మేమంతా సిద్ధం బస్సు యాత్రకు సంబంధించిన వివరాలు వెల్లడించేందుకు బుధవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. స్థానిక చంద్రమౌళినగర్‌లోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ ఈ నెల 12 వ తేదీన బస్సు యాత్ర గుంటూరులోకి ప్రవేశిస్తుందని తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు పేరేచర్ల, నల్లపాడు మీదుగా హౌస్ బోర్డుకు చేరుకుంటుందని చెప్పారు. అక్కడి నుంచి చుట్టుగుంట సెం టర్ వీఐపీ రోడ్డు మీదుగా ఏటు కూరు ప్రాంతానికి యాత్ర చేరు కుంటుందన్నారు. అక్కడే మేమంతా సిద్ధం సభను నిర్వహిస్తున్నామన్నారు. అందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తిచేస్తున్నామ న్నారు. ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చే అవకాశం ఉందని వెల్లడించారు. దాదాపు 2 లక్షల మందికిపైగా ప్రజలు ఏటుకూరు సభకు హాజరయ్యే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. వీరందరికీ ఏ లోటు రాకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రజలు పెద్ద ఎత్తు పొందిన లబ్ధి, ప్రభుత్వం చేసిన మంచి పనులు ప్రజల్లో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీపై విపరీతమైన ఆదరణ పెరగడానికి కారణాలయ్యా యని వెల్లడించారు. అందుకే రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్రకు అద్భుతమైన స్పందన లభిస్తోంద న్నారు. గుంటూరులో అంతకుమించి స్పందన వస్తుందనిచెప్పారు. ఒక్కో డివిజన్ నుంచి 20వేల మంది చొప్పున అప్పిరెడ్డి మాట్లాడుతూ గుంటూరు నగరంలో ఒక్కో డివిజన్ నుంచి 20వేల మంది చొప్పున మేమంతా సిద్ధం సభకు హాజరయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటివరకు జరిగిన మేమంతా సిద్ధం సభలన్నీ గ్రాండ్ సక్సెస్ అయ్యాయని, ఏటుకూరు సభకు రెండు లక్షల మందికిపైగా హాజరయ్యే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. పొన్నూరు ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ గుంటూరు పార్లమెంటు అభ్యర్థి కిలారి రోశయ్య మాట్లాడుతూ ఏటుకూరు సభకు ప్రజలు భారీఎత్తున హాజరవుతారని వెల్లడించారు. చెప్పింది చెప్పినట్లుగా చేసి చూపించిన నాయకుడు ఈ దేశంలో ఒక్క జగన్ మోహన్‌రెడ్డి మాత్రమే ఉన్నారని తెలిపారు. ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం మాట్లాడుతూ పార్టీ నాయకులంతా ప్రణాళికాబద్ధంగా వ్యూహరచన చేసి ఏటుకూరు సభ విజయవంతానికి కృషి చేయాలని కోరారు. సమావేశంలో వెస్ట్ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ పరిశీలకుడు లాల్‌పురం రాము, నగర డెప్యూటీ మేయర్ డైమండ్ బాబు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, పార్టీ ఇన్‌చార్జిలు, పార్టీ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# జగన్ విధ్వంస పాలకుడు..!



మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ : సంక్షేమం పేరుతో పేదల ఎకౌంట్లలో రూ.10 వేసి వంద లాగేయడం జగన్ కు వెన్నతో పెట్టిన విద్య, 5ఏళ్లలో 9సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన జగన్, కరెంటు బిల్లు ఎక్కువ వచ్చిందనే సాకుతో సంక్షేమ పథకాలను కట్ చేస్తున్నారు... ఎవరి హయాంలో ఎక్కువ సంక్షేమం జరిగిందో చర్చించడానికి మేం రెడీ...మీరు సిద్ధమా అని యువనేత నారా లోకేష్ సిఎంకు సవాల్ విసిరారు. మంగళగిరి నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలో భాగంగా చినకాకాని జూపిటర్ అపార్ట్ మెంట్ వాసులతో యువనేత సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... చరిత్రలో 100 సంక్షేమ పథకాలను రద్దుచేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ మాత్రమే. కన్నార్పకుండా అబద్దాలు చెప్పడంలో జగన్ పిహెచ్ డి చేశారు, ఎన్నికల సమయంలో ఎడపెడా హామీలిచ్చి ప్రజలు నిలదీస్తారని పరదాలు కట్టుకుని తిరుగుతున్నాడు. పేదవిద్యార్థుల ఉన్నత విద్య కోసం గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన విదేశీవిద్య పథకాన్ని నిర్వీర్యం చేశాడు. జగన్ ఇద్దరు కుమార్తెలు విదేశాల్లో చదువుతున్నారు, పేదపిల్లలు విదేశాలకు వెళ్లి మంచి చదువులు చదవకూడదా? విద్యాదీవెన, వసతి దీవెన పేరుతో ఫీజు రీఎంబర్స్ మెంట్ ఎగనామం పెట్టాడు. మేం అధికారంలోకి వచ్చాక పాత ఫీజు రీఎంబర్స్ మెంట్ విధానం తెస్తాం. ఫీజుబకాయిల కారణంగా యూనివర్సిటీలు, విద్యాసంస్థల్లో చిక్కుకుపోయిన 6లక్షలమంది సర్టిఫికెట్లను వన్ టైమ్ సెటిల్ మెంట్ చేసి విద్యార్థులకు అందజేస్తాం. జగన్ ఇచ్చిన హామీలపై ఎవరైనా నేరుగా లేదా సోషల్ మీడియాలో నిలదీస్తే తప్పుడు కేసులు బనాయించి వేధిస్తున్నారు. గత అయిదేళ్లుగా ఎపి సమాజం భయంతో బతుకుతోంది. గతంలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితి లేదు. జగన్ ను అరెస్టు చేస్తే వేలకోట్లు అవినీతి బయటకు వచ్చింది, చంద్రబాబు గారిని అరెస్టు చేస్తే ఆయన చేసిన అభివృద్ధి గుర్తుకు వచ్చింది. తప్పుడు కేసులతో చంద్రబాబును 53రోజులు జైలులో పెడితే ప్రపంచవ్యాప్తంగా 80 దేశాల్లో తెలుగుప్రజలు రోడ్లపైకి వచ్చిన ఆందోళనలు చేశారు. 5కోట్లమంది ప్రజల ఆశీస్సులతో ఆయన సింహంలా బయటకు వచ్చారు. చంద్రబాబు వస్తే రాష్ట్రానికి రోజుకో పెట్టుబడి వస్తుంది, జగన్ మళ్లీ వస్తే ప్రతిరోజూ ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనారిటీలపై దాడుల వార్తలే కన్పిస్తాయి. అసెంబ్లీ సాక్షిగా అమరావతి రాజధానికి మద్దతు తెలిపిన జగన్... అధికారంలోకి వచ్చాక మాటతప్పి మడమ తిప్పారన్నారు.

జగన్ ఒక విధ్వంస పాలకుడు... ప్రజావేదిక విధ్వంసంతో పాలన ప్రారంభించాడు. పోలవరం, అమరావతిని నాశనంచేసి మూడుముక్కలాట ఆడారు. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, జై అమరావతి మా నినాదం, అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో అమరావతి పనులు ప్రారంభిస్తాం. భూములిచ్చిన రైతులకు చెల్లించాల్సిన బకాయిలన్నీ వడ్డీతో సహా చెల్లిస్తామని యువనేత లోకేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పట్టాలు రిజిస్ట్రేషన్ చేయిస్తానని ఎమ్మెల్యే ఆర్కే మోసం చేశారు!



మంగళగిరి రూరల్ మేజర్ న్యూస్ : పెన్షన్ల విషయంలో టీడీపీపై జగన్ దుష్ప్రచారాన్ని నమ్మవద్దు, రాబోయే ప్రజా ప్రభుత్వంలో వాలంటీర్ల ద్వారా పెన్షన్ తో పాటు ఇతర సంక్షేమ కార్యక్రమాలను ఇంటి వద్దే అందిస్తామని యువనేత నారా లోకేష్ చెప్పారు. చినకాకాని యార్లగడ్డ సుబ్బారావు కాలనీ వాసులతో యువనేత బుధవా రం ఉదయం సమావేశమ య్యారు. ప్రభుత్వ చేతగానితనం వల్లే ఈనెలలో సకాలంలో పెన్షన్ అందక 32మంది చనిపో యారు. మా ప్రభుత్వం వచ్చాక పెన్షన్ ను 4వేల రూపాయలకు పెంచడంతోపాటు వాలంటీర్ల ద్వారా ఇతర సంక్షేమ పథకా లను అమలుచేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు సమస్యలను చెబుతూ... మా ప్రాంతంలో 400కుటుంబాలు ఉన్నాయి, గత ఎన్నికల సమయంలో ఇళ్లపట్టాలు రిజిస్ట్రేషన్ చేయించి ఇస్తానని చెప్పిన ఆర్కే అయిదేళ్లుగా కన్పించకుండా పోయారు. మా ప్రాంతంలో అంగన్ వాడీ భవనం, వాటర్ ట్యాంక్ నిర్మించాలి. స్కూలు, వీధిదీపాలు ఏర్పాటుచేయాలి. 1999లో చంద్రబాబు హయాంలో ఇచ్చిన ఇళ్లపట్టాలు రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలి, స్మశాన వాటిక ఏర్పాటుచేయాలి. యువతకు ఉద్యోగాలు కల్పిం చాలన్నారు. యువనేత లోకేష్ మాట్లాడుతూ... ఎమ్మెల్యే ఆర్కేకు పనిచేసే మనసులేదు. ఆయన అద్భుతమైన నటుడు. మేం అధికారంలోకి వచ్చిన వెంటనే కాలనీవాసులు కోరిన విధంగా ఇళ్లపట్టాలు రిజిస్ట్రేషన్ చేయించి ఇస్తామని లోకేష్ హామీ ఇస్తారు. కాలనీవాసులు నా దృష్టికి తెచ్చిన సమస్యలన్నింటిటీ పరిష్కరిస్తాం. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణంతో పాటు, ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీటిని అందిస్తామని హామీ ఇచ్చారు.

# జై భారత్ నేషనల్ పార్టీ గుంటూరు ఎంపీ అభ్యర్థిగా కుర్నాల హరి వెంకట సతీష్ నియామకం



గుంటూరు, మేజర్ న్యూస్ : సమాజంలో అవినీతిని అంతం చేస్తూ సామాజిక వెలుగులతో కూడిన అత్యున్నత స్థాయి పాలనే లక్ష్యంగా సమాజ శ్రేయస్సుకై స్థాపించి సమాజ సంక్షేమం కోసం ముందుకు సాగుతున్న జై భారత్ నేషనల్ పార్టీ గుంటూరు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా కుర్నాల వెంకట సతీష్ ను నియమించడం జరిగింది. బుధవారం గుంటూరులోని జరిగిన మీడియా సమావేశంలో జై భారత్ నేషనల్ పార్టీ జనరల్ సెక్రటరీ పోతున్న వెంకట రామారావు ముఖ్యఅతిథిగా పాల్గొని వెంకట సతీష్ కు పార్టీ కండువాను కప్పి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ సమాజంలో గొప్ప విలువలతో కూడిన సమాజ శ్రేయస్సు కై అభివృద్ధి ఫలాలు అందరికీ సమానంగా అందించాలని లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఏకైక పార్టీ జై భారత్ నేషనల్ పార్టీ అని రాష్ట్రవ్యాప్తంగా అన్ని పార్లమెంట్ అసెంబ్లీ నియోజకవర్గాలలో విలువలతో కూడిన వ్యక్తులను అభ్యర్థులుగా నియమించటం జరుగుతుందని దానిలో భాగంగానే గుంటూరు పార్లమెంట్ అభ్యర్థిగా వెంకట సతీష్ నియమించడం జరిగిందని సతీష్ ను నియమించిన వెంటనే బిజెపి పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్ర కక్షపూరితంగా అనేక ఇబ్బందులకు గురి చేస్తూ అసభ్య పదజాలంతో దాడులు దౌర్జన్యాలకు దిగుతున్నారు అని ప్రజాస్వామ్యంలో ఇది సరైన పద్ధతి కాదని ఇటువంటి కక్షపూరిత దాడులకు దిగుతున్న నాయకులపై చర్యలు తీసుకునేందుకు జై భారత్ నేషనల్ పార్టీ లీగల్ సెల్ త్వరలో ఎన్నికల కమిషన్ కు డీజీపీకి ఫిర్యాదు చేయనున్నట్లు తెలియజేశారు. రాజకీయ పార్టీలు పొత్తుల పెట్టుకుంటూ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని ఇప్పటివరకు ఆం ధ్రప్రదేశ్కు రాజధాని లేని రాష్ట్రంగా పరిపాలించిన వైసీపీ పార్టీని బిజెపి ప్రశ్నించకపోవడం బాధాకం మని ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి విషయంలో ప్రజలను తప్పదోవ పట్టిస్తూ మూడు రాజధానుల పేరుతో కాలయాపన సాగిస్తున్నారని ఇటువంటి ద్వంద వైఖరి ప్రవర్తిస్తున్న పార్టీలకు తగిన బుద్ధి చెప్పి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగే జై భారత్ నేషనల్ పార్టీ నికి ప్రజలందరూ తమ మద్దతు తెలియజేయాలని కోరారు. ఈ ఐదు సంవత్సరాల పాలనలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి అంతంత మాత్రంగానే జరిగిందని ఓట్లు వేసే ప్రజలందరూ ఈ విషయాన్ని గ్రహించి ముందుకు సాగాలని వారు కోరారు. ముఖ్యంగా జై భారత్ నేషనల్ పార్టీ అధికారంలో కి వచ్చిన వెంటనే ప్రతి గ్రామ పంచాయతీకి ప్రత్యేకంగా కోటి రూపాయల ప్రత్యేక నిధులు నియోజకవర్గానికి 100 కోట్ల ప్రత్యేక నిధులతో అభివృద్ధి కమిటీలను ఏర్పాటు చేసి ఆ ప్రాంతానికి అవసరమైన అన్ని రకాల మౌలిక సదుపాయాలతో పాటు అభివృద్ధి చేసి సమాజంలో వెలుగులు నింపుతామని అన్నారు. తమ పార్టీ ఎన్నికల గుర్తుగా చీకటిని పారదొలే టార్చ్ లైట్ ను రావటం జరిగిందని ఆ టార్చ్ లైట్ యొక్క వెలుగులతో సమాజంలోని అవినీతిని అంతం చేసి అభివృద్ధి ఫలాలను అందరికీ సమానంగా పంచి ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగును నింపేందుకు కృషి చేస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా తన ఎన్నికల ప్రచారాన్ని మొదట సమాజ శ్రేయస్సు కోసం పనిచేసి ఇటీవల మరణించిన ప్రముఖ సీనియర్ కెమెరామెన్ చంద్రశేఖర్ విలేఖరి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించటంతో మొదలుపెట్టారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు అభ్యర్థి రోశయ్య, తెనాలి అభ్యర్థి షేక్ బాషా, గుంటూరు ఎంఎల్ఏ అభ్యర్థి షేక్ నాయన, పార్టీ నాయకులు జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీకి ఓటేయటం మహాపాపం



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : అరాచకాలు, దుర్మార్గాలు, దౌర్జన్యాలు, దాష్టీకాలతో ఐదేళ్లుగా రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన వైసీపీకి రానున్న ఎన్నికల్లో గెలుపు అంతంతమాత్రమేనని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. ఎర్రచందనం స్మగ్లర్ లకు , గంజాయి , మాదకద్రవ్యాలు సరఫరా చేసిన వారికి భూ కబ్జాదారులకు ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వటమే కాకుండా వాళ్ళు సచ్చీలురని, ఆర్ధికంగా కూడా అంతంతమాత్రమే అంటూ స్వయంగా ముఖ్యమంత్రి చెప్పటం అత్యంత హేయమని ఆయన విమర్శించారు. ఈ నేపథ్యంలో 175 నియోజకవర్గాల్లో వైసీపీ గెలుపు అంతంతమాత్రమే , రాష్ట్రంలో మహిళల భద్రత అంతంతమాత్రమే, దళితుల, ముస్లింల ధన, మాన, ప్రాణాలకు రక్షణ అంతంత మాత్రమే అంటూ ముద్రించిన పోస్టర్లను 22 వ డివిజన్లోని శ్రీనివాసరావుతోటలో మంగళవారం జనసేన శ్రేణులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ తరుపున పోటీ చేస్తున్న అభ్యర్థులందరూ దాదాపుగా కోట్లకు పడగలెత్తిన వారేనన్నారు. ఎర్రచందనం , గంజాయి స్మగ్లర్ల భుజాలపై చేతులు వేసి వీళ్ళు మంచివాళ్ళు , సౌమ్యులు అంటూ ముఖ్యమంత్రే ప్రజలకు పరిచయం చేయటం సిగ్గుచేటన్నారు. పైగా వైకాపా అభ్యర్థుల ఆర్ధిక స్థితిగతులు కూడా అంతంతమాత్రమే అంటూ చేతులూపుతూ చెప్పడం జగన్ రెడ్డికే చెల్లిందన్నారు. పచ్చి అబద్దాలను వాస్తవాలుగా భ్రమింపచేయటంలో జగన్ రెడ్డి పీహెచ్డీ చేసారని ఎద్దేవా చేశారు. అసలు రాష్ట్రంలో అంతంతమాత్రంగా ఉంది మహిళల రక్షణ, నిరుద్యోగుల భవిష్యత్, రాష్ట్రాభివృద్ధి , ప్రజా సంక్షేమం అన్నారు. జగన్ రెడ్డి దుష్ట పాలనలో దళితుల, బీసీల, ముస్లిం మైనారిటీల బ్రతుకులు అగమ్యగోచరం గా మారాయని దుయ్యబట్టారు. ఐదేళ్లుగా ప్రజలకు నరకాన్ని చూపించిన వైసీపీకి ఓటేయటం మహాపాపం చేయటంతో సమానమన్నారు. ఇంత అరాచక పాలన చూశాక కూడా వైకాపా కు ఓటేస్తే ఆ పాపానికి ప్రాయచ్చితం కూడా ఉండదని పేర్కొ న్నారు. వైసిపి ప్రభుత్వంలో కుప్పకూ లిన వ్యవస్థల్ని పునరుద్ధరించాలి అంటే టీడీపీ, జనసేన, బీజేపీ నేతృత్వంలోని ఉమ్మడి ప్రభుత్వం రావాలన్నారు. రాష్ట్రాన్ని, ముందుతరాల వారి భవిష్యత్ ను కాపాడుకోవాలి అంటే రాష్ట్రం నుంచి వైసీపిని తరిమేయాలని ఆళ్ళ హరి ప్రజల్ని కోరారు. జనసేన డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ షర్ఫుద్దీన్, గడ్డం రోశయ్య, కొలసాని బాలకృష్ణ , నగర టీడీపీ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి కరీమ్, పూసల శ్రీనివాస్, నందూరి స్వామి ,కోటంశెట్టి బాలు , ఉదయ్ చంద్ర, సురేంద్ర, రమేష్ , తేజ తదితరులు పాల్గొన్నారు.

# సెలవు రోజుల్లోనూ పని చేయనున్న జిఎంసి క్యాష్ కౌంటర్లు



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ప్రస్తుత ఆర్ధిక సంవత్సరానికి (2024-25) సంబంధించిన ఆస్తి పన్నును ముందస్తుగా ఏప్రిల్ 30వ తేదీ లోపు చెల్లించే వారికి మొత్తం పన్ను పై 5 శాతం రాయితీ లభిస్తుందని, పన్ను చెల్లింపుదార్లకు వీలుగా నగర పాలక సంస్థ క్యాష్ కౌంటర్లు సెలవు రోజుల్లో కూడా పని చేసేలా చర్యలు తీసుకున్నామని నగర కమిషనర్ కీర్తి చేకూరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పన్నును ముందస్తుగా చెల్లించే వారికి 5 శాతం రాయితీ అవకాశాన్ని కల్పిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసిందని, ఈ నెల 30లోపు ఆస్తి పన్నుని ఏక మొత్తంగా చెల్లిస్తే పన్ను రాయితీ లభిస్తుందని తెలిపారు. పన్ను చెల్లింపు కోసం జిఎంసి ప్రధాన కార్యాలయం, సర్కిల్ కార్యాలయాల్లో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 8 గంటల వరకు సెలవు రోజుల్లో కూడా పని చేసేలా అదనపు క్యాష్ కౌంటర్లను, భారత్ పేటలోని 140, పెద్ద పలకలూరు రోడ్ లోని 106, వసంతరాయపురం మెయిన్ రోడ్ లోని 148 వార్డ్ సచివాలయాల్లో కూడా క్యాష్ కౌంటర్లు ఏర్పాటు చేశామన్నారు. మంగళవారం రూ.67 లక్షల పన్ను చెల్లింపు జరిగిందని తెలిపారు. నగరపాలక సంస్థ 2024-25 డిమాండ్ మొత్తం ఆన్ లైన్ లో పొందుపరచడమైనదని, కావున ఆస్తి, ఖాళీ స్థల పన్నుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకొని ఈ నెలాఖరు లోపు ఆస్తి పన్ను చెల్లించి రాయితీ పొందాలని కోరారు.

# ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఎన్నికల విధులు కేటాయించబడిన అధికారులు సిబ్బంది విధుల్లో అప్రమత్తంగా ఉండాలని నగరపాలక సంస్థ అదనపు కమీషనర్ మరియు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి (ఆర్ఓ) కె. రాజ్యలక్ష్మి తెలిపారు. బుధవారం నగరంలోని ఏ.యల్. బి.ఈ.డి కళాశాలలో ఎన్నికల విధులు కేటాయించబడిన సేక్టోరల్ అధికారులు, రూట్ ఆఫీసర్స్, కమిషనింగ్ మరియు డిస్ట్రిబ్యూషన్ అధికారులు, సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ %ఉ% ఆర్ఓ మాట్లాడుతూ, ఎలక్షన్ కమిషన్ దేశ వ్యాప్తంగా ఎన్నికలను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని, సార్వత్రిక ఎన్నికల్లో విధులు కేటాయించబడిన అధికారులు సిబ్బంది కేటాయించబడిన విధులపట్ల సమగ్ర అవగాహన కలిగి ఉండాలన్నారు. విధుల్లో ఏ మాత్రం అశ్రద్ధ వహించినా ఎలక్షన్ కమీషన్ తీవ్రమైన చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఇంజనీరింగ్ అధికారులు ఈ.వి.యంల కమిషనింగ్ రూమ్ మరియు స్ట్రాంగ్ రూమ్ ల యందు అవసరమైన విద్యుత్, ఫర్నీచర్, త్రాగునీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. విధులు కేటాయించబడిన అధికారులు మరియు సిబ్బందికి నిర్వహించవలసిన విధులపై పూర్తి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఎవరికైనా సందేహాలు ఉన్న యెడల వెంటనే వాటిని నివృత్తి చేసుకోవాలని తెలియచేశారు. మే 12న డిస్ట్రిబ్యూషన్ జరుగుతుందని, విధులు కేటాయించబడిన అధికారులు నిర్దేశిత సమయానికి విధులకు హాజరు కావాలని ఆదేశించారు. సమావేశంలో ఏఆర్ఓలు నిరంజన్, కుమార్, ఏఈఆర్ఓలు సి. హెచ్.శ్రీనివాస్, యన్.శ్రీనివాస్, ఎన్నికల విభాగ సూపరింటిండెంట్ పద్మ, సేక్టోరల్ అధికారులు, రూట్ ఆఫీసుర్లు, ఇంజరింగ్ మరియు పట్టణ ప్రణాళిక విభాగ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మిక కుటుంబానికి చేయూత



గుంటూరు, మేజర్ న్యూస్ : పారిశుద్ధ్య కార్మికునిగా పనిచేస్తున్న మేకల లక్ష్మయ్య ఆకస్మిక మరణం పట్ల ప్రగాఢ సంతాపం తెలుపుతూ ఈనెల 10వ తేదీన గుంటూరులోని బొంగరాలబీడు వద్ద గల వారి కుటుంబాన్ని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి సందర్శించి మేకల లక్ష్మయ్య భార్య శ్రీమతి మేకల సుబ్బమ్మకు పదివేల రూపాయలను అందించారు. వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి స్వగ్రామమైన ప్రకాశం జిల్లా టంగుటూరి మండలం కారుమంచి గ్రామంలో మేకల లక్ష్మయ్య నేతృత్వంలో ఆరుగురు పారిశుద్ధ్య కార్మికులు గత మూడు సంవత్సరాలుగా కృషి చేస్తున్నారు. కారుమంచి గ్రామపంచాయతీ ప్రతి పారిశుద్ధ్య కార్మికునికి 6000 వేతనంగా ఇస్తుండగా వాటికి అదనంగా ప్రతి పారిశుద్ధ్య కార్మికునికి ప్రతి నెల 3000 చొప్పున ఆరుగురికి ప్రతినెల 18 వేల రూపాయలు అదనంగా వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి తనకు లభిస్తున్న పెన్షన్ నుండి అందిస్తున్నారు. కారుమంచి గ్రామం ఆంధ్రప్రదేశ్ లో ఏ గ్రామంలో చేయని విధంగా ఆరుగురు పారిశుద్ధ్య కార్మికులు గత మూడు సంవత్సరాలుగా నిరంతరం పనిచేస్తూ ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించడం, ప్రధాన రహదారులను శుభ్రంగా ఉంచడంతో పాటు కారుమంచి గ్రామంలో నాటిన 3 వేల మొక్కలను సంరక్షిస్తున్నారని తెలిపారు. బొంగరాల బీడు వద్ద గల 60 యానాది కుటుంబాలకు గతంలో ఆధార్ కార్డులు గాని, రేషన్ కార్డులు గాని, ఓట్లు గాని లేకపోవడంతో గత మూడు సంవత్సరాల క్రితం గుంటూరు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చి వారికి అన్ని రకాల సర్టిఫికెట్లను ఇప్పించడం జరిగిందని, వారి పిల్లలు ప్రభుత్వ పాఠశాలకు వెళ్ళుతున్నారని ఒక ప్రకటనలో తెలిపారు. 60 యానాది కుటుంబాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న దళిత ఉద్యమ నేత బహుజన మహాసభ నేత జి .భగత్ సింగ్ వారి జి. విజయ కుమారి సేవలను కొనియాడారు.

# మంచి చేసేవారికే ప్రజల అండ




గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : మంచి చేసేవారికే ప్రజలు ఎప్పటికీ అండగా ఉంటారని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. స్థానిక 25వ వార్డు పరిధిలో ఏకంగా 300 మంది టీడీపీ , జనసేన కార్యకర్తలు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలో చేరారు. చుట్టుగుంట సెంటర్‌లో బుధవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మంత్రి విడదల రజిని వీరందరికీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జగనన్న చేసిన మంచి చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు. 2019కి ముందు మన రాష్ట్రంలో 11 శాతానికిపైగా పేదరికం ఉంటే.. ఇప్పుడు 4 శాతానికి జగనన్న తగ్గించగలిగారని వెల్లడించారు. గొప్ప గొప్ప సంక్షేమ పథకాల ఫలితంగానే పేదరిక నిర్మూలన సాధ్యమవుతోందని తెలిపారు. సచివాలయాలు, వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు, రైతు భరోసా కేంద్రాలు.. ఇలా ఎన్నో తీసుకురావడం ద్వారా పరిపాలనలో సరికొత్త విప్లవాన్ని జగనన్న సృష్టించారని కొనియాడారు. పరిపాలనను వికేంద్రీకరణ చేసిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందని వెల్లడించారు. అందుకే ప్రజలంతా జగనన్న వెంట నడుస్తున్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో భారీ మెజారిటీతో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీని గెలిపించేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్ర చరిత్రలో అద్భుతాలు సృష్టించిన ఏకైక సీఎం వైఎస్ జగన్ అని ప్రశంసించారు. వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పరిపాలనకు మెచ్చే అన్ని పార్టీల నుంచి వైఎస్సార్ కాంగ్రెస్‌లోకి వలసలు వెల్లువెత్తుతున్నాయని పేర్కొన్నారు. ఈ రాష్ట్ర ప్రజలంతా వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ కి అండగా ఉన్నారని తెలిపారు. 25వ డివిజన్ టీడీపీ కార్యదర్శి శివన్నారాయణతోపాటు టీడీపీ, జనసేన పార్టీల నుంచి కొండలు, శ్రీనివాసరావు, యాకోబు, శ్రీనుబాబు, సీతాలు, సత్యనారాయణ, ఏసుబాబు, సతీష్, మహేష్, రమణకుమార్, మణి, వెంకటరావు తదితరులు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ పరిశీలకుడు రాతంశెట్టి సీతారామాంజనేయులు, స్థానిక కార్పొరేటర్ చంద్రగిరి కరుణకుమారి, కార్పొరేటర్ గురవయ్య, క్లస్టర్ కార్యదర్శి దొంతా బ్రహ్మం, ఆయా డివిజన్ల అధ్యక్షులు, ఇన్‌చార్జిలు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెదేపాతోనే ముస్లింలకు గౌరవం!

గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు తూర్పు నియోజకవర్గం లోని బి కన్వెన్షన్ హాల్లో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి మొహమ్మద్ నసీర్ మరియు ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ గారి ఆధ్వర్యంలో 15 వేల మందికి ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పార్టీ నాయకులు, ముస్లిం మైనారిటీ సోదరులతో కలిసి ప్రార్థనలు చేసివారికి ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ గుంటూరు తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి మొహమ్మద్ నసీర్ లు స్వయంగా దగ్గరుండి ముస్లిం సోదరులకు భోజనాలు వడించి అనంతరం ఇఫ్తార్ స్వీకరించారు. ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ ముస్లింలకు తగిన గౌరవించింది తెలుగుదేశం పార్టీ హయాంలోనే. పేదరికంలో ఉన్న ముస్లింలకు గుర్తింపు ఇచ్చినది తెలుగుదేశం పార్టీ. ఆర్థికంగా వెనుకబడిన మైనారిటీలను ఆదుకోవడం కోసం మొట్టమొదటిసారి బడ్జెట్ కేటాయించి మైనార్టీ కార్పొరేషన్ ద్వారా వారికి తోడుగా నిలిచింది తెలుగుదేశం పార్టీ. మైనారిటీ పిల్లలకు ఉన్నత చదువులు చదువుకునేందుకు విదేశీ విద్యను ప్రవేశపెట్టి మైనార్టీ పిల్లలు కూడా విదేశాల్లో చదువుకుని స్థిరపడేల అనుచిత స్థానాన్ని కల్పించింది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం. మైనార్టీల కోసం హజ్ హౌస్ కట్టించింది, మసీదు మరమ్మత్తులకు, ఖబర్ స్థాన్ ఏర్పాటు, షాది ఖానాల నిర్మాణానికి బడ్జెట్ కేటాయించి ముస్లింల అభివృద్ధికి తోడ్పడింది తెలుగుదేశం ప్రభుత్వం, అలాగే మైనారిటీ ఆడపిల్లల పెళ్లి పేద ముస్లిం మైనారిటీ కుటుంబానికి భారం కాకుండా దుల్హన్ పథకం కింద 50 వేలను అందించింది టిడిపి ప్రభుత్వం నేటి ప్రభుత్వంలో ఆడపిల్లల పెళ్లికి దుల్హన్ పథకం తీసేసి మళ్లీ పేద మైనారిటీ కుటుంబాలకు భారాన్ని మిగిల్చింది వైసీపీ ప్రభుత్వం. మౌజనులకు ఇమాములకు గౌరవ వేతనం ఇచ్చి వారికి తోడుగా నిలిచాము. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో 10 లక్షల ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా అందించి వారి కుటుంబాల్లో ఆనందం నింపింది మన చంద్రన్న ప్రభుత్వం. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్, జనసేన తూర్పు నియోజకవర్గం అధ్యక్షులు నేరెళ్ల సురేష్, రాయపాటి శ్రీనివాస్, నిమ్మల శేషయ్య, జనసేన జిల్లా అధ్యక్షులు గాదే వెంకటేశ్వరరావు, బిజెపి నాయకులు శనక్కాయల ఉమా శంకర్,టిడిపి నాయకులు సయ్యద్ ముజీబ్, టిడిపి కార్య నిర్వాహ కార్యదర్శి చిట్టాబత్తిన చిట్టిబాబు,సిమ్స్ అధినేత భరత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మేమంతా సిద్ధం సభకు తరలిన అశేష జనశ్రేణి



సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ : యువ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిడుగురాళ్ల బైపాస్ రోడ్ లో నిర్వహిస్తున్న మేమంతా సిద్ధం సభకు సత్తెనపల్లి నియోజకవర్గ నుంచి పదివేల మందికి పైగా నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. నడి వేసవిలో ఎండలు మండిపోతున్నా, వృద్ధులు ,వికలాంగులు పిల్లలు మహిళలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. నియోజకవర్గ వ్యాప్తంగా 201 బస్సులను రాష్ట్ర జలవనరుల శాఖ మాత్యులు అంబటి రాంబాబు వైఎస్ఆర్సిపి నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. సత్తెనపల్లి పట్టణం నుండి 30 బస్సులు, రూరల్ మండలానికి 54 బస్సులు, ముప్పాళ్ళ మండలానికి 40 , రాజుపా లెం మండలం 40 , నకరికల్లు మండలానికి 37 వాహనాలు కేటాయించగా అవి సరిపోక వేలాదిమంది ప్రైవేటు వాహనాలు, ద్విచక్ర వాహనాలపై పిడుగురాళ్ల బైపాస్ రోడ్డు జరుగుతున్న మేమంతా సిద్ధం సభకు తరలి వెళ్లారు. ప్రతి గ్రామం, వార్డు నుంచి స్వచ్ఛం దంగా మహిళలు ముందుకు వచ్చారు. ప్రతి ఒక్కరూ జెండాలు చేతబూని జై జగన్ జై అంబటి అంటూ నినాదాలతో హోరెత్తిం చారు. పట్టణంలోని 19వ వార్డులో 400 మంది ఎస్సీలు తప్పెట్లతో ర్యాలీగా వాహనాల వద్దకు చేరుకున్నారు. పట్టణ కన్వీనర్ సహారా మౌలాలి , రూరల్ మండల్ కన్వీనర్ రాయపాటి పురుషో త్తమరావు , ముప్పాళ్ళ మండల కన్వీనర్ నక్కా శ్రీనివాసరావు, రాజుపాలెం మండల కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు , నకరికల్లు మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డిల తో పాటు మండల ప్రజా ప్రతినిధులు , నాయకులు జన సమీకరణలో కీలకంగా పని చేశారు. క్షేత్రస్థాయిలో ఒకరోజు ముందుగానే గ్రామాల్లో పర్యటించి క్రియాశీలక నాయకులను చైతన్యం చేశారు. మేమంతా సిద్ధం మహాసభను నకరికల్లు నుంచి వచ్చే బస్సు యాత్రను విజయవంతం చేసేందుకు మీరు కృషి చేశారు. అంబటి ఆదేశాల మేరకు నియోజకవ ర్గంలోని ప్రతి గ్రామం నుండి వైయస్సార్ సిపి శ్రేణులు పిడుగురాళ్లకు తరలి వెళ్లాయి. ఈ సందర్భంగా మండల కన్వీనర్లు మాట్లాడుతూ యువ ముఖ్యమంత్రి వైఎస్సార్సీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి పల్నాడు జిల్లాలో పర్యటించడం మాకు స్ఫూర్తిదాయకమన్నారు. రానున్న ఎన్నికలలో ఆయన పర్యటన అంబటి రాంబాబు గెలుపుకు, శ్రేణుల్లో కొత్త జోషును నింపేందుకు దోహదపడుతుందని వారు వివరించారు. 12వ తేదీన ధూళిపాళ్ల నుంచి సత్తెనపల్లి ప్రధాన రహదారిపై జగన్మోహన్ రెడ్డి రోడ్ షో నిర్వహిస్తారని వారు వివరించారు.

# బీసీల అభ్యున్నతికి టిడిపి ఎనలేని కృషి

తుళ్ళూరు మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీలోనే బీసీలకు ఎంతో సముచిత స్థానాన్ని కల్పించిన ఘనత స్వర్గీయ నందమూరి తారక రామారావుకి దక్కుతుందని తెలుగు యువత బిసి సెల్ ఉపాధ్యక్షుడు ఆర్ధల సదాశివరావు పేర్కొన్నారు బుధవారం రాజధాని ప్రాంతమైన తుళ్ళూరు మండలం నెక్కల్లు గ్రామంలో జయహో బీసీ సభ ఘనంగా నిర్వహించారు నెక్కల్లు అనంతవరం వడ్డమాను అనంతవరం గ్రామాలకు చెందిన బీసీ నాయకులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో ఆర్ధల సదాశివరావు మాట్లాడుతూ బీసీల అభ్యున్నతికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని అన్నారు దానిలో భాగంగానే బీసీ సబ్ ప్లాన్ రూపొందించారని తెలిపారు రాష్ట్రంలో 150కి పైగా బీసీ కులాలు మొదటి నుండి తెలుగుదేశం పార్టీకి అండగా నిలిచారని అని అన్నారు.బీసీ లకు రాజకీయంగా,ఆర్థికంగా పెద్దపీట వేసిన రాజకీయ



పార్టీ తెలుగుదేశం పార్టీ అని వివరించారు.వైసీపీ పార్టీ బీసీలను పూర్తిగా మరిచి పోయిందన్నారు. కులాలవారీగా విభజించి బీసీలకు అన్యాయం చేస్తే బీసీలు గర్జిస్తారని హెచ్చరించారు.తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఆదరణ పథకం క్రింద 500కోట్ల రూపాయల పరికరాలు ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు.తుళ్ళూరు మండల బీసీ సెల్ అధ్యక్షుడు గుమ్మా లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీల పార్టీ టీడీపీ అని,ఈ ఐదు సంవత్సరాలలో బీసీల మధ్య సమన్వయ లోపం జరిగింది అని అన్నారు.తుళ్ళూరు మండలంలో ఐదు గ్రామాలకు కలిపి ఈ బీసీ జయహో సభ జరిగిందన్నారు. రాష్ట్రంలో బీసీలు అందరూ ఏకాభిప్రాయం టీడీపీ ని గెలిపించి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకొని రావాలని లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు తుళ్ళూరు మండల బీసీ సెల్ అధ్యక్షుడు ఏసు బాబు తాడికొండ బీసీ సెల్ అధ్యక్షుడు నీలా కృష్ణారావు తుళ్ళూరు బీసీ సెల్ ఉపాధ్యక్షుడు కల్లకుంట్ల పిచ్చయ్య బీసీ క్లస్టర్ అధ్యక్షుడు పూజల నాగ హుస్సేన్ మండలంలోని బీసీ సంఘాల పెద్దలు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# గుంటూరులో పార్కుల అభివృద్ధికి కృషి - గళ్ళా మాధవి

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : గుంటూరు 42వ డివిజన్ యస్.వి.యన్ కాలనీలోని వాకింగ్ ట్రాక్ లో మార్నింగ్ వాకర్స్ తో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి గళ్ళా మాధవి మాట్లాడారు. అందరితో మమేకం అవుతూ వారి సమస్యలను, వాకర్స్ కు కావలసిన వసతులపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం అమరావతి కూరగాయల మార్కెట్లో పర్యటించి, ప్రజలతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వేములపల్లి శ్రీరామ్ ప్రసాద్, లంకా ఉదయ్ ,నిమ్మల శేషయ్య,కనపర్తి శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు. ఈ నెల 14వ తేదీన జరగబోయే ఆర్యవైశ్య సోదరుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయటం గురించి ఆర్యవైశ్య ముఖ్య నేతలతో జరిగిన సమావేశంలో టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి గళ్ళా మాధవి పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ముస్లింలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూసే వాళ్ళని, కానీ చంద్రబాబు నాయుడు , వారి సంక్షేమానికి కృషి చేశారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి జనసేన బిజెపి అభ్యర్థి గళ్ళా మాధవి తెలిపారు. బుధవారం గుంటూరు 23వ డివిజన్ లోని "దరియా నగర్" లో గళ్ళా మాధవి ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా



ప్రజలకు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకతను వివరిస్తూ, తాము అధికారంలో వస్తే ప్రజలకు ఏ విధంగా సంక్షేమ ఫలాలు అందిస్తామో మాధవి వివరించారు. ఈ సందర్భంగా పలువురు మైనార్టీలు మాట్లాడుతూ తమను వైసీపీ ప్రభుత్వం ఓటు వేయించుకొని మోసం చేసిందని అధికారంలో వచ్చిన నాటి నుండి కార్పొరేషన్ ద్వారా అందించే నిధులను నిలిపి వేశారని, నాలుగు సంవత్సరాల పాటు దుల్హన్ పథకాలను నిలిపివేశారని ప్రతి రంజాన్ కు ఇచ్చే రంజాన్ తోఫా ను కూడా జగన్ రెడ్డి నిలిపివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తమను ఓటు బ్యాంకుగా చూసే వైసిపి ప్రభుత్వానికి బుద్ధి చెబుతామని ముస్లిం సోదరులు ముక్త కంఠం తో తెలిపారు. గళ్ళా మాధవి మాట్లాడుతూ మౌజన్ ఇమామ్లకు గౌరవ వేతనం ప్రవేశపెట్టింది చంద్రబాబు నాయుడు అని, రంజాన్ కు మసీదులకు రంగులు వేసేందుకు ప్రత్యేక నిధులు విడుదల చేసేవారని గుర్తు చేశారు. దుల్హన్ పథకాన్ని అధికారంలోకి వచ్చిన వెంటనే 1లక్ష ఇస్తామని , తెలుగుదేశం పార్టీ మైనార్టీలకు ఎప్పుడు అండగా నిలబడుతుందని మాధవి తెలిపారు. ఈ కార్యక్రమంలో లామ్ వర్ధన్ రావు, గంటా పెద్దబ్బాయి, కిషోర్ , యాకోబు, చలపతి,ముక్తుమ్, సైదా , సింహాద్రి కనకాచారి, మానుకొండ శివ ప్రసాద్, తాళ్ల వెంకటేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు. గుంటూరు 52వ డివిజన్ లో జయహో బిసి కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి గళ్ళా మాధవి పాల్గొన్నారు. ఈ సందర్భముగా బిసి సోదరులకు కల్పించబోయే రక్షణ చట్టం గురించి వివరించారు. బిసిలకు అండగా తెలుగుదేశం నిలుస్తుందని మాధవి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పుటూరి పేరయ్య, మల్లె ఈశ్వర్, మునగా గణపతి, మర్రిపాటి శ్రీనివాస్, కసుకుర్తి హనుమంతరావు, మైనం లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.